విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 19 నవంబరు 2024 8 పేజీలు

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

రాష్ట్రంలోని పేద ప్రజలకు చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం, కట్టుబడికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సోమవారం నిరసనలు హోరెత్తాయి.. ఈ సందర్భంగా సచివాలయాల వద్ద నిరసన చేసి, వినతిపత్రాలు అందజేశారు.

విశాలాంధ్ర-మంగళగిరి : నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేస్తుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని మూడవ సచివాలయం వద్ద పేదలకు ఇళ్ల స్థలాల కోసం పూర్తి చేసిన అర్జీలను సచివాలయంలో అర్జీదారులు స్వయంగా అందజేశారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సచివాలయ అడ్మిన్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఇళ్ల స్థలాలు ఎందుకు ఉపయోగపడని ప్రాంతాలలో, పల్లపు భూములలో, నీళ్లు వచ్చే ప్రదేశాలలో, కుంటల్లో, ఇంటి నిర్మాణానికి ఉపయోగం లేనిచోట రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇచ్చారన్నారు. ఇంటి నిర్మాణానికి ఉపయోగం లేని చోట స్థలాలు ఇవ్వడం వల్ల లక్షలాది మంది ఇల్లు నిర్మించుకోలేదని ఆయన అన్నారు. కేవలం జగన్‌మోహన్ రెడ్డి సెంటు మాత్రమే ఇచ్చి ఇల్లు నిర్మించుకోమంటే ఎలా అని అన్నారు. సెంటు, సెంటున్నరలో సరైన ఇల్లు రాదని, కనీసం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వాలని సీపీఐ జగన్‌మోహన్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. సీపీఐ మాట పెడచెవిన పెట్టి ఇంటి నిర్మాణానికి ఏమాత్రం ఉపయోగం లేని స్థలాలలో సెంటు మాత్రమే ఇచ్చి జగన్ చేతులు దులుపుకున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లు విధ్వంసం చేశాడని అన్నారు. పగటి కలలు కన్న జగన్‌మోహన్ రెడ్డి మరలా అధికారాన్ని అనుభవించాలని బటన్లు నొక్కి అనేక కార్యక్రమాలు ప్రారంభించారని, కానీ నిత్యవసర వస్తువుల

-మిగతా 2 లో ...

మంగళగిరిలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

గన్నవరం సచివాలయం వద్ద వినతిపత్రం ఇస్తున్న కేవీవీ ప్రసాద్

జి కొండూరు మండలం చెవుటూరులో సీహెచ్ కోటేశ్వరరావు

గుంటూరులో జంగాల అజయ్‌కుమార్

పెనమలూరు మండలం యనమలకుదురు సచివాలయం వద్ద టి.తాతయ్య

వినుకొండలో ర్యాలీ చేస్తున్న మారుతి వరప్రసాద్, సీపీఐ నాయకులు

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

ధరలు పెరిగిపోవడంతో నొక్కిన బటన్ డబ్బులకు విలువ లేకుండా పోయిందని చెప్పారు. అమరావతి రాజధానిని విచ్ఛిన్నం చేయడానికి మంగళగిరి నియోజకవర్గం, విజయవాడ సిటీ, పెదకాకాని ప్రాంతాలలో ఉన్న 55 వేల మందికి నవులూరు, కృష్ణపాలెం ప్రాంతాలలో ఒక్కొక్కరికి సెంటు ఇళ్ల స్థలమని చెప్పి వారం రోజుల్లో పట్టాలిచ్చారని, స్థలం తీసుకున్న ప్రజలు తమకే ఓట్లు వేస్తారని అనుకున్న జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి గద్దెదించారన్నారు. ఆనాడు మంగళగిరి పక్కన ఉన్న ఆత్మకూరు, చిన్నకాకాని, వడ్లపూడి ప్రాంతాలలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వమని సీపీఐగా అడిగామని, తాడేపల్లిలోని సిమెంట్ కంపెనీని కొని ఆ స్థలంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వమని చెప్పామని, కానీ జగన్ అమరావతి రాజధానిని విధ్వంసం చేయాలని ప్రయత్నం చేసి చతికిలపడ్డాడని ఎద్దేవాచేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పారని, ఇప్పుడు మంత్రి నారా లోకేష్‌ని నియోజకవర్గ ప్రజలు, విజయవాడ, పెదకాకానిలో పట్టాలు పొందిన వారి తరుపున సీపీఐగా ఒకటే కోరుతున్నామని, చినకాకాని, ఆత్మకూరు, వడ్లపూడి, వడ్డేశ్వరం, దుగ్గిరాల, గుండిమెడ ప్రాంతాల వారికి మూడు సెంట్లు, అలాగే మంగళగిరి-తాడేపల్లి పట్టణంలో, పట్టణానికి ఆనుకుని ఉన్న ప్రాంతాలలో రెండు సెంట్లు ఇవ్వాలని కోరారు. సెంటు స్థలాలను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. మురుగుడు హనుమంతరావు మంత్రిగా ఉన్న రోజుల్లో 115 రోజులు గౌతమ బుద్ధ రోడ్‌లోని అంబేద్కర్ బొమ్మ దగ్గర నిరాహార దీక్షలు చేస్తే అందరికీ అలాట్మెంట్ పేపర్ అని సీపీఐ సమక్షంలో కాగితాలు ఇచ్చారని, తరువాత ఆ కాగితాలు నాలిక గీసుకోవడానికి కూడా పనికి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే అలా కాకుండా మనం ఇళ్ల స్థలాల సాధన కమిటీలు సచివాలయ పరిధిలో వేసుకొని ఉంటే మీ అందరి కోసం త్రికరణ శుద్ధితో సీపీఐ ఇళ్ల స్థలాలు ఇప్పించే వరకు పోరాడుతుందని ఆయన అన్నారు. ఐదు మాసాల పాటుగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందని ఎదురు చూశాం... ఐదు మాసాలు గడిచిపోయాయని అందుకే అర్జీల రూపంలో ప్రభుత్వానికి నివేదిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.4 లక్షలు ఇస్తానన్నారని, దాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నాం. కానీ ఇసుక, ఇటుక, సిమెంట్, ఇనుము ధరలు పెరిగిపోయాయని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే ఉచితంగా మెటీరియల్ సరఫరా చేసి నిరుపేదలు అప్పు లేకుండా ఆనందంగా జీవించడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. విద్యుత్, మంచినీటి సదుపాయం, సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ కల్పించాలన్నారు. ఇంటి స్థలం వచ్చేదాకా సీపీఐ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో మరో ఆరు మాసాలలో ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సాధించుకుందామని ముప్పాళ్ల అన్నారు. అలాగే ఆత్మకూరు, పెద్దవడ్లపూడి గ్రామాలలో సచివాలయ అడ్మిన్‌లకు నిరుపేదలు సీపీఐ నాయకులతో కలిసి అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ముక్కంటి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, గజవల్లి వెంకటకృష్ణ, జవ్వాది సాంబశివరావు, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, జాన్ సైదా తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-గన్నవరం : పేదలందరికీ ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామ సచివాలయం కార్యదర్శికి ఇళ్లస్థలాల అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామంలో 3 సెంట్లు పట్టణంలో 2 సెంట్లు ఇవ్వాలని గత ప్రభుత్వం పట్టణంలో ఒక సెంట్ గ్రామంలో 1.50సెంట్లు ఇచ్చారని, ఆయా గ్రామాలు పట్టణానికి సుదీర్ఘ దూరంలో నివాసయోగ్యంగాకానీ ప్రదేశాలలో ఇచ్చారని, అవి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. ఒక సెంటు స్థలం పేదలకు నివాసానికీ ఏమాత్రం సరిపడదని భారత కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయకార్మిక సంఘం ఆనాడు చెప్పిందని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామాలలో 3 సెంట్లు పట్టణంలో 2 సెంట్లు ఇచ్చిన హామీ నెరవేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం కార్యదర్శి కట్టవరపు విజయరావు, సీపీఐ సహాయ కార్యదర్శి చాగంటిపాటి వెంకటేశ్వరరావు గొంది శోభనాచాలపతిరావు, వెంగళ్ల శివయ్య, తాటి శివరామకృష్ణ, తదితరులు అర్జీదారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామ సచివాలయం వద్దకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ కోటేశ్వరరావు నాయకత్వం ఇళ్ల స్థలాల కోసం అర్జీలతో తరలిన వందలాది నిరుపేద మహిళలు పురుషులు వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఉప్పే నరసింహారావు మండల జిల్లా నాయకులు ముఖ్య దేశాయ లావూరు తిరుపతమ్మలు ఉన్నారు.

ఎన్నికల హామీ అమలు జరపాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని పేద ప్రజలకు చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం, రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ గుంటూరు నగరంలోని 8వ డివిజన్ పార్క్ సెంటర్ వద్ద ఉన్న సచివాలయంలో సీపీఐ 8వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో అర్జీదారులతో కలిసి సీపీఐ శ్రేణులు అర్జీలు అందజేశారు. పేదల గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేదలకు సెంటు స్థలం, నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇవ్వడం జరిగిందని, పేదల నివాసాలకు ఇది ఏమాత్రం సరిపోదని సీపీఐగా ఆనాడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన గుర్తుచేశారు. అయితే ఆ ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పెడచెవిన పెట్టి పేదలకు సెంటు స్థలం ఇచ్చిందన్నారు. ఊరుకు దూరంగా కుంటలలో ఇవ్వడంతో అనేక నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైన పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వడంతో పాటు పెరిగిన ఇనుము, ఇటుక, కంకర ధరల రీత్యా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు జంగాల చైతన్య, 8వ డివిజన్ సీపీఐ శాఖా కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : భారత కమ్యూనిస్టు పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ పెనమలూరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు పేదలకు ఇళ్లస్థలాల సమస్యపై తాటిగడప మునిసిపాలిటీ యనమలకుదురు గ్రామ సచివాలయంలో విజ్ఞాపన పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ పెనమలూరు నియోజకవర్గం కార్యదర్శి మున్నంగి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు ప్లాట్లు ఇంతవరకు చూపించక పోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇస్తానన్న రూ. 1,80,000 ను ఐదు లక్షలకు పెంచాలని, కమ్యూనిస్టు పార్టీ గతంలో ఎప్పటి నుండో పోరాటాలు చేస్తూ కోరుతున్నప్పటికి ఇంత వరకు ప్రభుత్వం ఆచరణలోకి తీసుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినపుడు ఒక సెంటు స్థలం నుండి మూడు సెంట్లకు పెంచుతానని ఇచ్చిన హామీని అమలు చేయాలని తాతయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సభలో మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇళ్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యనమల కుదురు గ్రామ కార్యదర్శి ఇజ్రాయిల్, కనకమల్లేశ్వరరావు తదితరులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన మాటను వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం వినుకొండలో సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ ఆవరణలో ఉన్న సచివాలయం వద్ద వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్నాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్ల స్థలాల్లో పట్నాలకు దూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం జరిగింది. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేమని పేదలు ఎవరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. రోడ్లు, విద్యుత్ ,తాగునీరు, డ్రైనేజీ, పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఏ మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ. గత ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో టిట్కో ఇళ్ళు కొంతవరకు నిర్మించి ఎన్నికల రావటంతో అవి పూర్తి చేయలేకపోవడం వల్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం టిట్కో గృహాలను నిర్వీర్యం చేసి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడు మరల కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో గృహలబ్ధిదారులందరూ కూడా గృహాలు కోసం ఎదురుచూపులు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి టిట్కో గృహాలను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని బూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు". ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పఠాన్ లాల్ ఖాన్, బూదాల చిన్న, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కిషోర్, కొప్పెరపు మల్లికార్జున, రాయబారం వందనం, పొట్టూరు వెంకటేశ్వర్లు, ఎస్. కె మస్తాన్, జెల్లీ వెంకటేశ్వర్లు, మల్లిక, గౌసియా, పద్మ, దుర్గా, మస్తాన్బి, సుభాని, దండిపోయిన అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినుకొండ మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

రూ.2.75 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, భక్తుల సౌకర్యార్థం గదులు. నిర్మాణం



విశాలాంధ్ర-మోపిదేవి : శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం పార్కింగ్ స్థలంలో రూ 2. 75 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణపు పనులను ఈనెల 20వ తేదీ బుధవారం ప్రారంభించనున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నిధులతో నిర్మించనున్న కట్టడాలకు సంబంధించిన స్థలంలో సోమవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావుతో కలిసి దేవాదాయ శాఖ డీఈ దండు గోపాలకృష్ణరాజు మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈ గోపాలకృష్ణరాజు మాట్లాడుతూ, దేవస్థానం నిధులతో నిర్మించబోయే నూతన భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ లో 10 షాపులు, భక్తుల సౌకర్యార్థం 20 గదులు నిర్మించనున్నట్లు వెల్లడించారు. మొదటి, రెండు అంతస్తులకు లిఫ్ట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. సంవత్సరం లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించినట్లు గోపాలకృష్ణరాజు తెలిపారు. నంద్యాలకు చెందిన యస్.యస్. దస్తగిరి కన్స్ట్రక్షన్ సంస్థ భవన నిర్మాణపు పనుల కాంట్రాక్టు దక్కించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ బుధవారం భవన నిర్మాణపు పనులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు చెప్పారు.

సబ్జెక్టులపై అవగాహన కలిగి ఉండాలి



విశాలాంధ్ర-మచిలీపట్నం : విద్యార్థులు పరిశోధనలపై ప్రావీణ్యత పొందాలంటే సబ్జెక్టులపై మంచి అవగాహనతో పాటు మంచి నైపుణ్యతను కలిగి ఉండాలని ప్రొఫెసర్ ఆర్ నాగరాజు అన్నారు. సోమవారం కృష్ణ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఫార్మా రంగాల వైపు మెండుగా ఉన్నాయని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుండి వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పట్ల ఎంతో శ్రద్ధ పెట్టి ఏ విధంగా ఉంటాం వల్ల భవిష్యత్తులో విద్యార్థి విద్యార్థులు ముందుకు వెళ్తారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఉన్నత విద్య యొక్క ఆవశ్యకతను ఆయన విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విభాగపతి డాక్టర్ డి రామశేఖర్ రెడ్డి రెక్టర్ ప్రొఫెసర్ బసవేశ్వర రావు,కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ వీర బ్రహ్మచారి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా : ఎస్ఈ సత్యానందం

విశాలాంధ్ర-చల్లపల్లి : అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యమని విద్యుత్ శాఖ సూపరిండెంట్ అఫ్ ఇంజనీర్ ఎం సత్యానందం పేర్కొన్నారు. సోమవారం చల్లపల్లిలోని శ్రీ చంద్ర రాజేశ్వర రావు వికాస కేంద్రంలో ఉయ్యూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది వినియోగదారులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారధి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి గ్రామాన్ని స్వచ్ఛ సుందరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా తాము నాటిన మొక్కలను విద్యుత్ శాఖ అధికారులు నరికి వేస్తున్నారని, దీనికి ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించాలని ఎస్ ఈ దృష్టికి తీసుకువెళ్లారు. డి ఈ కృష్ణ నాయక్, ఎస్ ఏ వెంకటేశ్వరరావు లు ప్రశాంగించగా డివిజన్ పరిధిలోని ఏడీలు,ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిషనర్ కృషి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ నగర పరిధిలోని జాతీయ రహదారులు, ప్రధానమైన రోడ్లపై పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారని, అలాగే వీఐపీ కార్యక్రమాల్లో వివిధ డివిజన్ల నుండి డిప్యుటేషన్‌పై ప్రొటోకాల్ విధులకు వచ్చి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రవాణా, భోజన సౌకర్యాలు కల్పించాలని కోరారు. స్పందించిన కమిషనర్ కార్మికులకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చిన మున్సి పల్ కమిషనర్‌కు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ధన్యవాదాలు తెలిపింది. హనుమాన్‌పేట దాసరిభవన్‌లో సోమవారం ఉదయం విజయ వాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ విజయవాడ నగర పరిధిలోని జాతీయ రహదారులు ప్రధానమైన ఫ్లైఓవర్లపై పనిచేయుచున్న క్లీనింగ్ సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారని ఈ రహదారుల్లో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలను అధికారులు తీసుకోకపోవటంతో గతంలో అనేక ప్రమాదాల్లో పలువురు సిబ్బంది మృత్యువాత పడ్డారన్నారు. సిబ్బంది రక్షణకు అధికారులు సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానమైన రహదారులలో ముఖ్యంగా చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ఇతర ఆర్ అండ్ బి రహదారులలో క్లీనింగ్ సిబ్బందితో కాకుండా స్వీపింగ్ మిషన్లను ఉపయోగించాలని కోరగా కమీషనర్ సానుకూలంగా స్పందించి ఇక నుండి కార్మికులతో కాకుండా స్వీపింగ్ మిషన్లతో పనిచేయిస్తామని ఆర్డరు ఇచ్చారని తెలిపారు. అలాగే నగరంలో ఈ మధ్యకాలంలో విఐపి కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ కార్యక్రమాలలో పారిశుద్ధ్య పనిచేసేందుకు నగరంలోని వివిధ డివిజన్ల నుండి డిప్యుటేషన్‌పై ప్రొటోకాల్ విధులకు పారిశుద్ధ్య కార్మికులను తీసుకువచ్చి పని చేయిస్తున్నారన్నారు. కార్మికులను తీసుకువచ్చిన తర్వాత వారిని పట్టించుకోవటం లేదని రోజంతా వారిచేత పనులు చేయించుకుని వారికి టిఫిన్ , భోజనం ఏర్పాట్లు మాత్రం చేయడం లేదని, గత వారంలో సింఎం డ్రోన్ ప్రొగ్రాం కోసం తీసుకు వచ్చిన సుమారు 400మంది కార్మికులు చాలా ఇబ్బందులకు గురైయ్యారని తెలిపారు. కమీషనర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే కమీషనర్ స్పందించి ఇకనుండి జరిగే కార్యక్రమాలకు టిఫిన్ / భోజనం ఏర్పాట్లు ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు ఎస్‌విఎస్. చలం, గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, ఉపాధ్యక్షులు భూపతి లీలా ప్రసాద్, నాయకులు భీమిశెట్టి దుర్గా ప్రసాద్, వడ్డాది శ్రీనివాస్, బంకా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించిన రావి వెంకటేశ్వరావు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గత ప్రభుత్వం విస్మరించిన గ్రామాల అభివృద్ధిని, రోడ్ల నిర్మాణాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పోల్ రాజ్ కెనాల్ గట్టుపై ఉపాధి హామీ పథకం నిధులు రూ.52.50 లక్షలతో రావి వెంకటేశ్వరావు చేతుల మీదుగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, టిడిపి పార్టీ నాయకులు జంగం మోహన్ రావు, చాపరాల బాలాజీ, పళ్లెం నరసింహారావు, పొట్లూరి రవి, పోలమర్తి వెంకటరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం అర్జీలు

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామాలలో 3సెంట్లు ఇలాస్థలాలు ఇవ్వాలి అని వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట కౌన్సిల్ సభ్యులు కొండవిరస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, వ్యవసాయ సంఘం పిలుపు మేరకు కొండా వీరస్వామి ఆధ్వర్యంలో బుద్ధవారం, దావాజిగూడెం, అల్లపురం గ్రామంలో గ్రామ సచివాలయ కార్యదర్శులకు పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని అర్జీలు అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచిన హామీ మేరకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇచ్చి ఇల్లు నిర్మాణానికి 4 లక్షలు ఇచ్చి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ కొండవీరస్వామి, తిరువీధి సుబ్బారావు, బుధవారం గ్రామం. సీపీఐ మాజీ కార్యదర్శి ముద్రబోయిన వెంకటేశ్వరరావు, ఎం హరి నారాయణ ,పరస వెంకటేశ్వరావు బొర్రా సుబ్బారావు ,తాటిచెట్టి రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

UNITY Small Finance Bank

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: బసంత్‌లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400 098

డిమాండ్ నోటీసు సెక్షన్ 13(2) కింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("నియమాలు") కింద

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు,చట్టంలోని నిబంధన3తో చదివే సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సంబంధిత నోటీసుల్లో పేర్కొన్నట్లు మొత్తం బకాయిలను సదరు నోటీసు అందిన తేదీ నుంచి **60రోజుల్లోగా** తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ.. చట్టంలోని సెక్షన్13(2) కింద ఈ కింది రుణగ్రహీత(లు)కు డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్‌ల ప్రకారం అందించబడనందున, సదరు నోటీసు(లు)ను ప్రత్యామ్నాయ సేవా విధానం అనగా వార్తాపత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(లు)కు అందజేయడమైనది.

వ. నం.	రుణఖాతా వివరాలు	హామీగా పెట్టిన ఆస్తులు
1.	1. రుణగ్రహీత(లు) పేరు: 1) ఎస్ఎస్ ఈవెంట్స్ (రుణగ్రహీత) 2) సుధాబత్తుల సంతోష్‌కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) చెరువుకొమ్ము స్నేహ (సహ రుణగ్రహీత) మంజూరు తేదీ: 29/10/2022 రుణ ఖాతా సంఖ్య:- **USFBVJWLOAN000005005726** రుణం మొత్తం: రూ. **25,33,040.00/-** ఎన్‌పీఏ తేదీ: 02/06/2024 డిమాండ్ నోటీసు తేదీ: 26/10/2024 (28/10/2024న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: రూ. **27,50,528.88/-** (26/10/2024 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు	కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా , విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, భవానీపురం, ఆర్.ఎస్.నం.94/4లో మున్సిపల్ అసెస్‌మెంట్ నం.1073038111 (పన్ను రశీదు ప్రకారం), ప్రస్తుత డోర్ నం.75-4-26, మున్సిపల్ అసెస్‌మెంట్ పాత నం. 30314ఎ (డాక్యుమెంట్ ప్రకారం), డోర్ నం.75-4-14ఎ నందు ఎసిసి షెడ్ తోపాటు 100.0 చదరపు గజాలు లేదా 83.613 చదరపు మీటర్ల కొలత ఆస్తి యొక్క స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: మెయిన్ రోడ్డుకు 5.0 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: షేక్ మహమ్మద్ ఆస్తి, తూర్పు: మెయిన్ రోడ్డుకు 4.0 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర: గడమ్ముక్తావలి మరియు ఇతరుల ఆస్తి.

పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, చట్టంలోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను నిర్బంధంలోకి తీసుకోవడానికి దిగువ సంతకందారు బద్ధులవుతారు. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఇక్కడ సూచించిన ఏదైనా హామీగా పెట్టిన ఆస్తి యొక్క విక్రయం, లీజు లేదా మరోవిధంగా వ్యవహరించడం లేదా బదిలీ చేయడం నుండి మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి. ఈ నిబంధన యొక్క ఏదైనా ఉల్లంఘన చట్టం ప్రకారం నేరం మరియు శిక్షార్హమైనది. డిమాండ్ నోటీసు నకలు ఈ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంది. రుణగ్రహీతలు (లు) కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం దారు నుంచి దానిని సేకరించవచ్చు.

సం/-
(అధీకృత అధికారి),
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేదీ: 19/11/2024

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీల కులగండన జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల23 వ తేదీ న కర్నూలులో బీసీ శంఖారావం వనభోజన మహొత్సవ రాష్ట్ర మహాసభను నిర్వహిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు, రాష్ట్ర ఇన్‌చార్జి వై నూకాలమ్మ మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ,ప్రైవేట్ సంస్థల్లో స్థానిక బీసీ యువతకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. వైకాపా ప్రభుత్వం నిలిపివేసిన విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరించి బీసీ విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమలో ఎన్టీఆర్‌జిల్లా అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్ యాదవ్, నగర అధ్యక్షులు కె.లక్ష్మణరావు, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

మ్యాప్‌ల ఆధారంగా డ్రెయిన్లు శుభ్రపర్చండి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మ్యాప్ సహాయం తో డ్రెయిన్లను పరిశుభ్రపర్చాలని నగరపాలక సంస్థ కమి షనర్ ధ్యానచంద్ర ఆదేశిం చారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ సోమవా రం 9వ డివిజన్ బెంజ్‌సర్కిల్ నుండి స్క్రూ బ్రిడ్జ్ వరకు సర్వీస్ రోడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైడ్ డ్రెయిన్లలో పూడికలను ఎప్పటికప్పుడు తొలిగించాలని, వర్షపు నీటి నిలువలు రోడ్డుపై నిలువకుండా ఉండేందుకు సైడ్ కాలవలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఇన్చార్జి సీఎంహెచ్ డా.సురేష్‌బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు- విజయవాడ
ఐ.ఎ.నెం. 740 / 2024 ఇన్ ఓ.ఎస్.నెం. 195 / 2015

Between:
పల్లేపల్లి మోహన్‌రావు (డైడ్)
మరియు ఇతరులు ... పిటీషనర్సు
And
M/s శాంతా ప్రాజెక్ట్స్,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్,
బండి శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్

To : రెస్పాండెంట్స్ నెం.1 & 2:-
1) M/s శాంతా ప్రాజెక్ట్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్, బండి శ్రీనివాసరెడ్డి, తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 50 సం.లు, నివాసం ప్లాట్ నెం.642, బ్లాక్ నెం.6, లోటస్ ల్యాండ్‌మార్క్ కేదారేశ్వరిపేట, విజయవాడ.
2) బండి శ్రీనివాసరెడ్డి, తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 50 సం.లు, నివాసం ప్లాట్ నెం.642, బ్లాక్ నెం.6, లోటస్ ల్యాండ్‌మార్క్, కేదారేశ్వరిపేట, విజయవాడ.

పై నెంబరు పిటీషన్‌లో 1 మరియు 2 రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు నిమిత్తం పై తెలిపిన కేసు **ది.29-11-2024**వ తేదీకి వాయిదా ఉన్నది. ఆ తేదీన **ఉదయం గం.10.30ని.**లకు స్వయంగా కానీ, లాయర్ ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరాలను తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
వాయిదా తేది : **29-11-2024**

కె.వకుళాదేవి, అడ్వకేట్
డో.నెం.5-20, పణుకూరు, పెనమలూరు, కృష్ణాజిల్లా.
సెల్ నెం.9392922017
విజయవాడ : 18-11-2024

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు- విజయవాడ
ఐ.ఎ.నెం. 741 / 2024 ఇన్ ఓ.ఎస్.నెం. 195 / 2015

Between:
పల్లేపల్లి మోహన్‌రావు (డైడ్)
మరియు ఇతరులు ... పిటీషనర్సు
And
M/s శాంతా ప్రాజెక్ట్స్,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్,
బండి శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్

To : రెస్పాండెంట్స్ నెం.1 & 2:-
1) M/s శాంతా ప్రాజెక్ట్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్, బండి శ్రీనివాసరెడ్డి, తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 50 సం.లు, నివాసం ప్లాట్ నెం.642, బ్లాక్ నెం.6, లోటస్ ల్యాండ్‌మార్క్ కేదారేశ్వరిపేట, విజయవాడ.
2) బండి శ్రీనివాసరెడ్డి, తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 50 సం.లు, నివాసం ప్లాట్ నెం.642, బ్లాక్ నెం.6, లోటస్ ల్యాండ్‌మార్క్, కేదారేశ్వరిపేట, విజయవాడ.

పై నెంబరు పిటీషన్‌లో 1 మరియు 2 రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు నిమిత్తం పై తెలిపిన కేసు **ది.29-11-2024**వ తేదీకి వాయిదా ఉన్నది. ఆ తేదీన **ఉదయం గం.10.30ని.**లకు స్వయంగా కానీ, లాయర్ ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరాలను తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
వాయిదా తేది : **29-11-2024**

కె.వకుళాదేవి, అడ్వకేట్
డో.నెం.5-20, పణుకూరు, పెనమలూరు, కృష్ణాజిల్లా.
సెల్ నెం.9392922017
విజయవాడ : 18-11-2024

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు- విజయవాడ
ఐ.ఎ.నెం. 742 / 2024 ఇన్ ఓ.ఎస్.నెం. 195 / 2015

Between:
పల్లేపల్లి మోహన్‌రావు (డైడ్)
మరియు ఇతరులు ... పిటీషనర్సు
And
M/s శాంతా ప్రాజెక్ట్స్,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్,
బండి శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్

To : రెస్పాండెంట్స్ నెం.1 & 2:-
1) M/s శాంతా ప్రాజెక్ట్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్, బండి శ్రీనివాసరెడ్డి, తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 50 సం.లు, నివాసం ప్లాట్ నెం.642, బ్లాక్ నెం.6, లోటస్ ల్యాండ్‌మార్క్ కేదారేశ్వరిపేట, విజయవాడ.
2) బండి శ్రీనివాసరెడ్డి, తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 50 సం.లు, నివాసం ప్లాట్ నెం.642, బ్లాక్ నెం.6, లోటస్ ల్యాండ్‌మార్క్, కేదారేశ్వరిపేట, విజయవాడ.

పై నెంబరు పిటీషన్‌లో 1 మరియు 2 రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసు నిమిత్తం పై తెలిపిన కేసు **ది.29-11-2024**వ తేదీకి వాయిదా ఉన్నది. ఆ తేదీన **ఉదయం గం.10.30ని.**లకు స్వయంగా కానీ, లాయర్ ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరాలను తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
వాయిదా తేది : **29-11-2024**

కె.వకుళాదేవి, అడ్వకేట్
డో.నెం.5-20, పణుకూరు, పెనమలూరు, కృష్ణాజిల్లా.
సెల్ నెం.9392922017
విజయవాడ : 18-11-2024

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

విస్సన్నపేటలో..

ఏ.కొండూరులో..

విశాలాంధ్ర-విస్సన్నపేట : రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదలకు ఇచ్చిన నివేశనస్థలం, గృహనిర్మాణ హామీలను నెరవేర్చాలని సీపీఐ విస్సన్నపేట మండలకమిటీ కార్యదర్శి ఎం.త్యాగరాజు డిమాండ్ చేశారు. విస్సన్నపేట పంచాయతీలోని పలువురు పేదలతో కలిసి సోమవారం ఆయన గ్రామ సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సందర్భంగా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి కనీసం రెండు సెంట్ల నివేశనస్థలం, గృహనిర్మాణానికి రూ.5లక్షల నగదు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ పెద్దఎత్తున పేదలు నివాసం ఉండేందుకు ఆస్కారం లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కమిటీ సభ్యులు పి.నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నివేశ స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ అన్నారు. ఏ కొండూరు మరియు తండా గొల్లమందల మాధవరం రామచంద్రపురం గ్రామాల్లో సోమవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ కార్యదర్శులకు ఇళ్ల స్థలాలకు అర్హులైన పేదలందరికీ వినతి పత్రాలు సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ వెంకటేశ్వరరావు రామరాజు సంగీతరావు కే కృష్ణ కుమారి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కంచికచర్లలో..

విశాలాంధ్ర-కంచికచర్ల: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు చొప్పున మంజూరు చేయాలని కోరుతూ సచివాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చారు. నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో వీఆర్వో షేక్ జానీకి గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని వారితో అర్జీలు ఇప్పించారు. అనంతరం సీపీఐ నందిగామ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఆయా ఇళ్ల స్థలాలు గ్రామాలకు సుదూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించారని అన్నారు. చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు అన్నారు. గ్రామాలలో ప్రభుత్వం ఇచ్చే సెంటున్నర పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ లెక్కచేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళిందని, 32 లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపై సుముఖత చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ నాయకులు మన్నే హనుమంతరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, రామిరెడ్డిపల్లి సీపీఐ శాఖ కార్యదర్శి పల్లెకంటి సురేష్, పల్లికంటి లాజరు, పల్లికంటి కృష్ణంరాజు, మంద అప్పారావు, వెంకటేశ్వర్లు, వెల్లకండి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వాగ్దానాలు నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు : పట్టణంలో అర్హులైన పేదవారికి 2 సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని 3, 4 సచివాలయాల వద్ద సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి సచివాలయ అడ్మిన్‌కి వినతి పత్రాలు అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయకులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ నాయకులు షేక్ నాగుల్ మీరా, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం సచివాలయాల వద్ద ధర్నా చేసి, అర్హత కలిగిన పేదవాడికి గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్‌కే మీరా (కార్పెంటర్), పట్టణ సహాయ కార్యదర్శి ఎస్‌కే సుభాని, మస్తాన్, బాణాల అశోక్, పాలకుర్తి సునీల్, మేడేపల్లి నరసింహారావు, బత్తుల వెంకటేష్, మల్లెల నరసింహ, మాదాసు ప్రసాద్, సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

జగ్గయ్యపేటలో..

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని స్థానిక సీపీఐ నాయకులు డిమాండ్ చేసారు. సీపీఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక సి పి ఐ నాయకులు పాత మునిసిపల్ కార్యాలయం లో ఉన్న సచివాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ని వెంటనే అమలు చేయాలని కోరారు. నగరాల్లో, పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తానని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే పెరిగిన ధరలు కారణంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా అసంపూర్తి గా ఉన్న టి డ్కోఇళ్ళు, జగనన్న కాలనీలలో నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజీ, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, సీనియర్ నాయకులు భోగ్యం నాగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

మైలవరంలో ...

మైలవరం మండలం కీర్తి రాయన గూడెం గ్రామ సచివాలయం వద్దకు ఇళ్ల స్థలాల కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెదబాబునాయక్, బాణావతి, శివుడు ముఖ్య ఏసు పాదం సందీపాము నాగేష్ మోర్తా లక్ష్మి బి లక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

చెవుటూరులో ...

జి కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో గ్రామ సచివాలయం వద్దకు ఇళ్ల స్థలాల కోసం అర్జీలతో తరలిన నిరుపేద మహిళలు పురుషులు జి కొండూరు మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి షేక్ రజ్జాదే గుంజా నరసమ్మ తిరుపతి కమల కొల్లూరు శ్రీదేవి తదితరులు నాయకత్వం వహించారు.

కవులూరులో ...

జి కొండూరు మండలం కవులూరు గ్రామ సచివాలయం వద్దకు మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్ నాయకత్వంలో ఇళ్ల స్థలాల కోసం అర్జీలతో తరలి గ్రామ కార్యదర్శికి అర్జీలను సమర్పించారు ఈ కార్యక్రమానికి దనేకుల శ్రీనివాసరావు జిలాని నాయకత్వం వహించారు.

మైలవరంలో...

జి కొండూరు మండలం చెవుటూరులో...

ఐరన్ సేఫ్ బీరువా వర్కర్స్ యూనియన్‌కు అండగా 'ఏఐటీయూసీ'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐరన్ సేఫ్ బీరువా వర్కర్స్ యూనియన్ హక్కుల కోసం ఏఐటీయూసీ అండగా ఉంటుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సోమవారం సింగ్‌నగర్ ఫ్లైవుల రోడ్డులో కామ్రేడ్ ప్రసాద్ అధ్యక్షతన యూనియన్ ప్రథమ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోటేశ్వరరావు మాట్లాడుతూ షాపులకు కరెంట్ కలెక్షన్ ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికుల హక్కుల సాధనకై ఏఐటీయూసీ అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. నగర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మౌలిక సౌకర్యాలు, భద్రతవసతులు కల్పించేందుకు ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు ఎల్లప్పుడు ఉండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో 13 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్‌కే.భాషా, అధ్యక్షులుగా ఎస్.లింగం, కార్యదర్శిగా ఎస్‌కే.జీలాని, ఉపాధ్యక్షులుగా పి.దుర్గారావు, కే.సూరి, సహాయ కార్యదర్శిగా షేక్.అలీం, కోశాధికారిగా శివ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర ఏఐటీయూసీ అధ్యక్షులు కేఆర్.ఆంజనేయులు, వీధివిక్రయదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు వెంకటారామయ్య, ఐరన్ సేఫ్ బీరువా వర్కర్స్ యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : నెహ్రూరోడ్డులోని గ్రేడ్-1 శాఖాగ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం కొనసాగాయి. విద్యార్థులపై ఇండ్యాక్ట్-డిజిటలైజేషన్ అను అంశంపు వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారిణి కారుమూరి రమాదేవి తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత మండల విద్యాశాఖాధికారి రాయపాటి శివనాగేశ్వరరావు వ్యవహరించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ముగింపు 20వ తేదీన బహుమతి ప్రదానం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుని మృతిపై విచారణ

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు జిల్లా పరిషత్తు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న షేక్ సమీర్ అనే బాలుని మృతిపై డిప్యూటీ డీఈఓ పి.వెంకటేశ్వరరావు సోమవారం విచారణ చేపట్టారు. గత నెల 24న తోటి విద్యార్థులతో కలిసి బావిలో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు మరణించారు. ఆ రోజు సమీర్ స్కూలుకు వెళ్లలేదు. సహ విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఈతకు వెళ్లాడు. సాటి విద్యార్థులు కొట్టి చంపారని అభియోగాలు రావటంతో విచారణకు ఆదేశించారు. డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వరరావు హైస్కూల్లో హెచ్ఎం ఎండి జరీనా, పీఈటీ, విద్య కమిటీ చైర్మన్, సాటి విద్యార్థులు, గ్రామస్తులను విచారించారు. వారి వద్ద నుంచి రాతపూర్వకంగా హామీ తీసుకున్నారు. తప్పు జరిగితే చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట ఎంఈఓలు తెనాలి ఇందిరా, ప్రభాకర్ రావు ఉన్నారు.

ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం

విశాలాంధ్ర-పెద నందిపాడు : గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల నిమిత్తం పెదనందిపాడులో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయడం గురించి సోమవారం తహసీల్దార్ పి.శంకర్ బాబు తాసిల్దార్ కార్యాలయం నందు రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప తహసీల్దార్ షేక్ కరీముల్లా, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో శనగ విత్తనాలు

విశాలాంధ్ర-కాకుమాను : మండలంలోని రైతుసేవా కేంద్రాలవద్ద శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కాకుమాను మండల వ్యవసాయ శాఖ అధికారిని కిరణ్మయి సోమవారం తెలిపారు. రైతులు రైతుసేవ కేంద్రంనందు గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆధార్ కార్డు జిరాక్స్,పొలం పాస్ పుస్తకం జిరాక్స్ అందించి విత్తనాలు తీసుకోవచ్చని ఆమె తెలిపారు.ఏపీ సీడ్స్ వారి ద్వారా సబ్స రైతుసేవా కేంద్రాలలో శనగవిత్తనాలు విశాలాంధ్ర-కాకుమాను: కాకుమాను రైతుసేవాకేంద్రాల వద్ద శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కాకుమాను మండల వ్యవసాయ శాఖ అధికారిణి కిరణ్మయి సోమవారం తెలిపారు. రైతు రైతు కేంద్రంనందు గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆధార్ కార్డు జిరాక్స్,పొలం పాస్ పుస్తకం జిరాక్స్ అందించి విత్తనాలు తీసుకోమని ఆమె తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-దుర్గి : మంగళవారం దుర్గి టౌన్‌లో ఎల్బ్యూఈ వర్క్స్‌కు సంబంధించి లైన్స్, ట్రాన్స్ఫార్మర్స్ వర్క్స్ జరుగుతున్నవి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నది.

26న చలో గుంటూరు జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను కుదించి వేస్తూ రైతాంగం మీద నల్ల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని నాశనం చేయడానికి పూనుకుంటుందని ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య మండిప డ్డారు. సోమవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో (సీపీఎం కార్యాల యంలో)రైతు సంఘాలు ట్రేడ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా కంచర్ల కాశ య్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. రైతాంగం సుదీర్ఘకాలం పెద్ద ఎత్తున పోరాడినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. దేశవ్యాప్తంగా అఖిలభారత రైతు సంఘాలు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రాల్లో నవంబర్ 26వ తేదీన నిరసన ర్యాలీలో జరపాలని పిలుపునిచ్చారని చెప్పారు. నవంబర్ 26వ తేదీన గుంటూరు శంకర్ విలాస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున రైతు సంఘం నాయకులు రైతులు ట్రేడ్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తాడేపల్లిలోని సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని గత 33 సంవత్సరాలుగా పోరాడుతున్న ఏసీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ఎన్నికల్లో నారా లోకేష్ సిమెంట్ కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, సిమెంట్ కంపెనీ యాజమాన్యాన్ని ఎసిసి కార్మికులను పిలిపించి సమస్యను పరిష్కారం కోసం బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని మంత్రి నారా లోకేష్‌ని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు కే.ఆదినారా యణ, సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు స్టీవెన్, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వరరావు, కొట్టే కరుణాకరరావు, శ్రీనివాసరెడ్డి, విజయ్‌బాబు, ఆశీర్వాదం, అంకయ్య పాల్గొన్నారు.

పెట్టుబడులే లక్ష్యం.. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయం

మంత్రితో డేగల భేటి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పా టుకు నిరుద్యోగ సమస్యను రూపు మాపేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఏపీఐడీసీఎల్ చైర్మన్ డేగల ప్రభాకర్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భారత్‌కు వివరించారు. సోమవారం సచివాలయంలోని మంత్రి కార్యక్రమంలో టిజి భారత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పులా బొకే, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన, నిరుద్యోగులకు ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించిందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో లోకేశ్ ఇచ్చిన హామీల అమలు కోసం తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి భరత్ గుర్తు చేశారన్నారు. పెండింగ్ లో ఉన్న పరిశ్రమలు మరియు నూతన పరిశ్రమల స్థాపన కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రభాకర్ మంత్రికి వివరించారు. నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు మంత్రికి ప్రభాకర్ తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, శ్రేయస్సు కోసం నిరంతరం అందరితో కలిసి పని చేస్తానని ప్రభాకర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా, నిరుద్యోగులకు ఉపాధి కల్పననే లక్ష్యంగా పనిచేస్తానని పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తానని ప్రభాకర్ స్పష్టం చేశారు.

విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర-గుంటూరు: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సోమవారం విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ద్వారా ఉత్తమ ట్రావెల్స్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత షేక్ అబ్దుల్ హాకీమ్ జానీ (తెనాలి) టూరిజం కథనాల గురించి, వాటిని ఎలా వ్రాయాలి, టూర్ గైడింగ్‌కు అవసరమైన నైపుణ్యాలు మరియు రాష్ట్రంలో సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ క్రమంలో అబ్దుల్ హాకీం జానీ తాను వ్రాసిన 'సుందర భారతదేశ యాత్రా దర్శిని' అనే పుస్తకాన్ని డిపార్ట్‌మెంట్‌కు అందించారు. అనంతరం ఆయనను శాలువా, బోకేతో డిపార్ట్‌మెంట్ సభ్యులు చిరు సత్కారం చేశారు. ఈ ఉపన్యాసం ద్వారా విద్యార్థులు విలువైన సమాచారాన్ని, ప్రత్యేక యాత్రా స్థలాలు తెలుసుకుని సంతృప్తి చెందారు.

గ్రంథాలయంలో రంగోలి పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారులు బి.శకుంతల, పి.సత్య శిరీషలు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు రంగోలి పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మాల కొండయ్య, సిలికా సొల్యూషన్స్ ఎండీ పొల్లమ్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకర్, స్కూల్ ఉపాధ్యాయురాలు పి.లక్ష్మి ప్రసన్న, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

'ఔషధ నిరోధకత సమస్యపై అవగాహన ర్యాలీ'

ప్రారంభించిన డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ ఔషధ నిరోధకత అవగాహన వారోత్సవాలు సందర్భంగా గుంటూరు వైద్య కళాశాల మైక్రో బయాలజీ విభాగం విభాగాధిపతి ఆచార్య డాక్టర్ కె.పరమేశ్వరి ఆధ్వర్యంలో 'ఔషధ నిరోతకతపై అవగాహన ర్యాలీ సోమవారం చేపట్టారు. ఈ ర్యాలీని గుంటూరు మెడికల్ కళాశాల మైక్రో బయాలజీ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ కె.పరమేశ్వరి, గుంటూరు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ప్రభాకర్‌లు సోమవారం ప్రారంబించారు. గుంటూరు మెడికల్ కళాశాల నుంచి జీజీహెచ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అతిగా యాంటీబయటిక్స్ వద్దు..ఆరోగ్యమే ముద్దు'అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆచార్య డాక్టర్ కె.పరమేశ్వరి మాట్లాడుతూ ఔషధ నిరోదకతపై ప్రజలకు అవగాహన కల్పించి సమస్యను నియంత్రించేందుకు ఈ నెల 24వ తేదీ వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ, ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్ షేక్.ముస్తాఫా, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో వైభవంగా 'ఉద్భవ్-2కే24'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ 'ఉద్భవ్-2కే24' వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కైజెన్(కీ టు ఆంబీషియస్ అండ్ ఇంటెలెక్చుయల్ జోన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నోవల్టీ)స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నంలోని ఐఐఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుశీల్ కుమార్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ సాంకే తిక అంతరాయాలు, ప్రపంచీకరణ, మారుతున్న సామాజిక అంచనాల కారణంగా నిర్వహణ రంగం ఎలా అభివృద్ధి చెందుతుందో చర్చించారు. విద్యార్థులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంచుకోవడంతో పాటు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. వీలైతే సరికొత్త స్టార్టప్‌లగానీ, ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. హైదరాబాద్ లోని మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ వీసీ మరళీ కృష్ణ రాజ్ మాట్లాడుతూ వ్యాపార రంగంలో విజయం సాధించడం, అమ్మకాలు, నాయకత్వ లక్షణాలు, ఆవిష్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో వివరించారు. హైదరాబాద్‌లోని డ్రీమ్‌ప్లగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డెప్యూటీ మేనేజర్, పూర్వ విద్యార్థి రాఘవేంద్ర పొన్నగంటి మాట్లాడుతూ ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, నెట్‌వర్కింగ్ ప్రాముఖ్యతను వివరించి విద్యార్థుల స్వంత కెరీర్ మార్గాల గురించి, సవాళ్లను ఎలా అధిగమించాలో వివరించారు. అనంతరం పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు. ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - వినుకొండ : సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం వినుకొండ పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలో ఉన్న ఐదో వార్డు సచివాలయం వద్ద ఆ పార్టీ వినుకొండ పట్టణ సమితి ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలం, సొంత స్థలం కలిగి ఉన్నవారికి ఎన్టీఆర్ గృహ కల్పం కింద 5 లక్షల రూపాయలు డబ్బులు ఒక టన్ను స్టీలు, 100 కట్టలు సిమెంటు, ఒక లారీ ఇసుకను లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చి ఆదుకోవాలని, టిట్కో గృహాలను వెంటనే పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి కొండ్రముట్ల సుభాని, వినుకొండ పట్టణ సహాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ కమిటీ మెంబర్లు. నర్రా వెంకటరత్నం, సువార్త తోట నరసింహారావు, నరసింహ నాయక్, వల్లెపు నాగయ్య, బొట్టు శీను, తిమ్మర్తి రాంబాబు, అంజమ్మ, గాలెమ్మ, మహిళా నాయకురాలు బర్మా లక్ష్మి బాజీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం ధర్నా

విశాలాంధ్ర-ఈపూరు : కూటమి ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలని సీపీఐ నాయకులు ఉట్ల రామారావు, సూరే అప్పారావు, సూరే బ్రహ్మయ్యలు అన్నారు. రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం మండలంలోని ముప్పాళ్ళ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని అదేవిధంగా ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బొల్లా తిరుపతిరావు, కోటేశ్వరరావు, కుర్ర ఎంకమ్మ, ముప్పాళ్ళ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

దశలవారీ పోరాటాలకు ఎల్ఐసీఏఓఐ సమాయత్తం

విశాలాంధ్ర - వినుకొండ : ఎల్ఐసిలో పాలసీదారులకు, ఏజెంట్లకు వ్యతిరేకంగా వస్తున్న మార్పులపై ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఏఓఐ) ఏజెంట్స్ యూనియన్ దశలవారీ పోరాటాలను సాగిస్తుందని ఏఓఐ బ్రాంచ్ అధ్యక్షుడు బొంకూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఏవో ఏజెంట్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఐఆర్డిఏఐ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసిని నీరు గారు వస్తుందని ఆరోపించారు. పాలసీదారుల బోనస్ తగ్గించడం తోపాటు జీఎస్టీని వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఏజెంట్ల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా సంస్కరణ తీసుకువస్తున్నారని ఆరోపించారు. పాలసీదారులు భీమా తీసుకునే వయస్సును 50 సంవత్సరాలు తగ్గించడం, మినిమం పాలసీని లక్ష నుండి రెండు లక్షలకు పెంచడం వల్ల వారు సంస్థకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ ప్రయోజనాలను కాపాడాలని, పాలసీదారులకు లబ్ధి చేకూర్చాలని ఏఓఐ ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21న మచిలీపట్నం డివిజన్ కార్యాలయ వద్ద ధర్నా, ఫిబ్రవరి 11న చలో ఢిల్లీ, కోటి సంతకాల సేకరణ, పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు అందజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏజెంట్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవోయి సీనియర్ నాయకులు సన్నెగంటి కోటేశ్వరరావు, బ్రాంచ్ కార్యదర్శి అంబటి బ్రహ్మమూర్తి, ట్రెజరర్ నరసింహారావు, గల్లా సీతారామయ్య, రవయ్య, బ్రహ్మయ్య, రాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24న 'గోరా' జీవిత ప్రస్థానంపై డాక్టర్ సమరం ప్రసంగం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక రామన్నపేటలోని జనచైతన్య వేదిక హాలు నందు ఈ నెల 24 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రముఖ సంఘ సంస్కర్త, ఆధునిక నాస్తికా ఉద్యమ నిర్మాత గోపరాజు రామచంద్రరావు (గోరా) జీవిత ప్రస్థానంపై ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మ గాంధీజీతో కలిసి పని చేశారని, నాస్తిక ఉద్యమాన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేసి 1947లో విజయవాడలో నాస్తిక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో హేతువాద దృక్పధాన్ని పెంపొందించిన మహనీయుడు గోరా అని కొనియాడారు. మానవతావాదులు, హేతువాదులు, అభ్యుదయ కాముకులు, ప్రజాస్వామ్యవాదులు హాజరై సభను జయప్రదం చేయాలని లక్ష్మణరెడ్డి పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సిఐడి డీఎస్పీ గోలి లక్ష్మయ్య అన్నారు. షెడ్యూల్ కులాలు, బడుగు బలహీన వర్గాలు అణగారిన వర్గాలు నిమ్న కులాల వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన పెంచుకుని సమాజంలో ఆదర్శంగా ముందుకు సాగాలని అన్నారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్పీ మాట్లాడుతూ సిఐడి డీజీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిఐలు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన న్యాయవాదులు 'చట్టాలు వాటి ఉపయోగాలు' గురించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంటరానితనం నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చారువాక, జైభీమ్ సొసైటీ ప్రెసిడెంట్ పిల్లి రాజు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్, న్యాయవాదులు విజయకుమార్, చంద్రశేఖర్, పిచ్చేశ్వరరావు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ కూచిపూడి రామారావు, నరసరావుపేట లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ బ్లెసినీ, సిఐడి సిఐలు పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఎస్సై ఆర్.ప్రసాదరావు, ఏఎస్సై శ్రీదేవి, హెచ్‌కానిస్టేబుల్ సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరంగిపురం మార్నింగ్ స్టార్ కళాశాల విద్యార్థులకు చట్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

రాష్ట్రంలో లోకేష్ రాజ్యాంగం

విశాలాంధ్ర-నర సరావుపేట: వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనా యించి ఇబ్బందులు పెడుతుందని రాష్ట్రంలో లోకేష్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నరసరావుపేట సబ్ జైల్లో ఉన్న నాదెండ్ల మండలానికి సంబంధించిన వైసిపి నాయకులు ఎస్ కోటిరెడ్డిని, కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకువచ్చిన నకరికల్లు మండలానికి చెందిన రాజశేఖర్ లను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భావన రాఘవరెడ్డి లు సోమవారం పరామర్శించారు.

అంగన్వాడీ కార్యకర్తపై దాడి

విశాలాంధ్ర-దుర్గి: మాచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి లోని దుర్గి మండ లం పోలేపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో సోమవారం సిడిపిఓ, సూపర్వైజర్ ముందే అంగన్వాడి కార్యకర్తపై దాడి జరిగింది. కుట్రపూ రితంగా అంగన్వాడీ కార్యకర్తని తొలగించాలనే ఉద్దే శంతో సోమవారం మధ్యాహ్నం పోలేపల్లి గ్రామానికి సిడిపిఓ సరళ, సూపర్వైజర్ నాగేంద్రమ్మ వెళ్లారు. గ్రామంలో ఉన్న మూడో నెంబర్ అంగన్వాడి సెంటర్‌కు వెళ్ళి ఆ సెంటర్‌కు సంబంధం లేని కొందరు మహిళలను పిలిపించి వారితో కొంతసేపు మాట్లాడారు. ఆతర్వాత వారు బయటకు వచ్చి పిచ్చమ్మపై అసభ్యకరంగా కులం పేరుతో తిడుతూ చేతులు, కర్రతో దాడి చేసినట్లు పిచ్చమ్మ పేర్కొంది. ఆ సెంటర్లో పిచ్చమ్మను తొలగించి మరొకరిని నియమించేందుకు కొంతకాలంగా సిడిపిఓ, సూపర్వైజర్ వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయింది. మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పిచ్చమ్మ చికిత్స పొందుతుంది. అక్కడ నుంచి సిడిపిఓ, సూపర్వైజర్ కారులో పలాయనం చిత్తగించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, దిగువ షెడ్యూలు ఆస్తి నిశ్శంకరరావు శ్రీనివాసరావుగారి కుమారుడు ఆదిశేషు మరియు అన్నం మాణిక్యరావుగారి కుమారుడు ప్రసాద్ గారలు ది.16-08-2018న విక్రయ దస్తావేజు నెం.7693/2018 యస్.ఆర్.ఓ. గుంటూరుగా క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్న ఆస్తి అని, అట్టి ఆస్తిలో సదరు అన్నం ప్రసాద్‌గారు తనకుగల 10వ వంతు వాటాను వదులుకొనుచూ ఆదిశేషుగారి పేరుతో ది.15-09-2018న హక్కువిడుదల దస్తావేజు నెం.8641/2018గా యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా రిజిష్టరు చేయించి ఇచ్చిన దరిమిలా సదరు ఆస్తి ఆదిశేషుగారికి పూర్తిగా సంక్రమించి యున్నదని అట్టి ఆస్తికి చెందిన వి.ద.నెం.7693/2018 వ్రాత కాలమందు దస్తావేజులో తప్పు దొర్లడం వలన ది.20-08-2024న ఒకసవరణ దస్తావేజును వ్రాయించుకొని ద.నెం. 70557/2024గా యస్.ఆర్.ఓ.గుంటూరు ద్వారా సవరణ దస్తావేజు పొంది అనుభవించుచున్న దరిమిలా షెడ్యూలు ఆస్తిపై ఆదిశేషు గారికి పూర్తి హక్కులు సంక్రమించి అనుభవించుచున్న ఆస్తిని తనఖాగా వుంచి ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నందున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలుఉన్నచో 7రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని, గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు,వగైరాలు నాక్లయింటుహక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి॥ యిలాకా గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన ఏటుకూరు గ్రామం తాలూకు డి.నెం. 86రు, య.9-96 సెంట్లులో య.0-70 శెంట్లు భూమికి వేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులోని నెం.3రు ప్లాటు, చ.గ.95-66లు స్థలములో దక్షిణపు దరి చ.గ.59-79లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు.తూర్పు:**నల్లక బాలగంగాధర ప్రసాద్ గారి భూమి హద్దు,అ.17-6లు,**దక్షిణం:**అ.18లు వెడల్పు గల రోడ్డు హద్దు, అ.30-9లు,**పడమర:** అ.18లు వెడల్పు గల రోడ్డు హద్దు, అ.17-6 లు,**ఉత్తరం:** అన్నం ప్రసాద్ గారి నెం.3 రు ప్లాటులోని ఉత్తరపు దరి స్థలం హద్దు అ.30-9లు

K.H.V. SHIVA KUMAR,
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell: 9490343124

CHANGE OF SURNAME

I, **PANAKALA BULLI VEERAIAH** (Old Name), S/o. **Krishnarao**, Resident of Door No.4-108-3, Mutluru Village, Vatticherukuru Mandal, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **PONAKALA BULLI VEERAIAH** (New Name) S/o. **Krishnarao**. Hereafter my surname is known as **PONAKALA BULLI VEERAIAH** (New Name) S/o. **Krishnarao**.

CHANGE OF SURNAME

I, **PANAKALA VIJAYA LAKSHMI** (Old Name), W/o. **Ponakala Bulli Veeraiah**, Resident of Door No.4-108-3, Mutluru Village, Vatticherukuru Mandal, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **PONAKALA VIJAYA LAKSHMI** (New Name) W/o. **Ponakala Bulli Veeraiah**. Hereafter my surname is known as **PONAKALA VIJAYA LAKSHMI** (New Name) W/o. **Ponakala Bulli Veeraiah**.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 2047/2024/ఇ1 తేది: 18-11-2024

నిట్ నెం.34/జి.టి.ఓ/2024-25

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు - 12	అంచనా వ్యయము రూ.87.65 లక్షలు
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ	: ది.19-11-2024 ఉదయము గం.11.00ని.ల నుండి
2. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.22-11-2024 ఉదయము గం.11.00ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.22-11-2024 మధ్యాహ్నము గం.02.00ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

సం/- కమీషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

సైడ్ కాలువల్లో పూడికతీత పనులు ముమ్మరం

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో నీటి ముంపు ప్రమాదాన్ని నివారించాటానికి, కాలువల దుర్గంధాన్ని తొలగించాటానికి, వ్యాధులను మోసే దోమల ఉత్పత్తిని వృద్ధిని తగ్గించేందుకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశానుసారం బీపీఎస్ 2019 మరియు ఎల్ ఆర్ స్ 2020 నియమాలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం వినుకొండ పట్టణంకు కేటాయించిన 44.59 లక్షల నిధులతో చేపట్టిన కాలువ పూడికతీత పనులలో భాగంగా రెండవ విడతగా సోమవారం 5 లక్షల రూపాయలతో మేజర్ డ్రైన్స్ పూడికతీత పనులను ఏనుగుపాలెం రోడ్డున ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా 10.5 లక్షలతో కారంపూడి రోడ్ నందు శివయ్య స్థూపం వద్ద నున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి జీవాలయం మీదుగా కరెంటు ఆఫీస్ వరకు మరియు ఫస్ట్ వార్డ్ స్కూల్ వద్ద నుండి బస్టాండ్ వరకూ ప్రధాన రహదారుల వెంబడి మేజర్ డ్రైన్స్ పూడికతీత పనులను పూర్తి చేశారు. తదుపరి రెండో విడత పనులలో భాగంగానే బస్టాండ్ వద్ద నుండి వెన్నెల సూపర్మార్కెట్ ఎదురుగా వున్న ఎన్ఎస్పీ కాలువ వరకు కాలువ పూడికతీత పనులు చేపట్టబడతాయని కమీషనర్ పేర్కొన్నారు. వ్యాపార సముదాయాల యజమానులు కాలువ మీదనున్న కట్టడములను మరియు అడ్డంకులను తొలగించుకొని మునిసిపల్ అధికారులకు సహకరించి కాలువ పూడికతీత పనులు వేగవంతంగా సజావుగా జరిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కోరారు.

పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలో అమలు చేస్తాం: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం నుండి మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చున న్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఉండవల్లి శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సోమవారం తాడేపల్లి బైపాస్ రోడ్ లోని మణిపాల్ హాస్పిటల్ సమీపంలోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఉండవల్లి కరకట్ట శ్రీదేవి నివాసంవద్ద నుండి అభిమానులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీ, జనసేన నాయకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉండవల్లి శ్రీదేవిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సత్యం మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-రెంట చింతల: తుమ్మకోటకు చెందిన నీలా సత్యనారా యణ-పద్మావతి దంపతులు శనివారం సత్రశాల కృష్ణానదిలో కాలు జారిపడిన సంగతి పాఠకులకు విధితమే. గల్లంతైన దంపతుల కోసం కృష్ణానదిలో పడవలు, పుట్టి సహాయంతో గాలించారు. శనివారం ఉదయం 10 గంటలకే పద్మావతి మృతిదేహం లభ్యమైంది. రెండు రోజులుగా గల్లంతైన సత్యనారాయణ కోసం గాలించినా ఫలితం దక్కలేదు సోమవారం మరో సారి గాలించగా మృత దేహం లభ్యకావటంతో బంధువులు ఊపిరిపిల్చు కున్నారు. వెంటనే శవపంచనామ నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సోమ వారం సాయంత్రం తుమ్మకోటలో అంత్యక్రియలు ముగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

10 నాటికి వెండింగ్ జోన్ల ఏర్పాటు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులకు డిశంబర్ 10 నాటికి వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. జీఎంసీ వీధి వ్యాపారుల సంక్షేమం కోసం చేపడుతున్న పనులపై అసత్య, నిరాధార ఆరోపణలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం జీఎంసీ ప్రధాన కార్యాలయంలో వెండింగ్ జోన్లు, రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు, శంకర్ విలాస్ ఆర్ఓబీ, తాగునీటి సరఫరా అంశాలపై జీఎంసీ చేపడుతున్న చర్యలపై కమిషనర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విజనరీ కలిగిన ముఖ్యమంత్రి నేతృత్వంలో గుంటూరు నగరంలో కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలతో గుంటూరు నగరాన్ని సుందర, స్వచ్ఛ నగరంగా, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కమిషనర్‌గా భాధ్యతలు తీసుకున్న గత 4 నెలల కాలం నుంచి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నా మన్నారు. నగరంలో ప్రధానంగా వీధి వ్యాపారులకు ప్రత్యేకంగా జోన్స్ కేటాయించి వారిని క్రమబద్ధీకరణ చేయాలని, తద్వారా వారికి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి కృషి చేస్తుంటే, ఇదే అదునుగా ఇప్పటి వరకు వారిని వివిధ రకాలుగా దోచుకున్న వారు వీధి వ్యాపారుల ముసుగులో వస్తున్నార న్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, డ్రెన్లు, ఫుట్ పాత్‌లు ఆక్రమణలు పెరిగి ప్రస్తుతం జాతీయ రహదారుల వెంబడి కూడా ఆక్రమణలు పెరిగాయన్నారు. వాస్తవంగా వీధి వ్యాపారాలు చేసుకునే వారి మీద వ్యాపారాలు చేసుకుంటూ వారి కష్టాన్ని దోచుకున్న కొందరు స్వార్ధపరులు జీఎంసీ చేపట్టిన చర్యలపై ప్రజాప్రతినిధుల పేరుతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దోచుకున్న, ఆరోపణలు చేస్తున్న వివరాలు సేకరించామని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నామని స్పష్టంచేశారు. జీజీహెచ్ అభివృద్ధి కమిటీ నిర్ణయం మేరకు గతంలో జరిగిన ఘటనల దృష్ట్యా హాస్పిటల్ చుట్టూ ఉన్న ఆక్రమణలను, ట్రాఫిక్ సమస్య రీత్యా గుజ్జనగుండ్ల చెరువు దగ్గర ఆక్రమణల తొలగింపు చేపట్టామన్నారు. జీఎంసీ ఇప్పటికే పలు ప్రాంతాల్లో వీధి వ్యాపారులు, అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వారికి అనుగుణంగా త్వరలోనే వెండింగ్ జోన్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగర ప్రధాన రహదారులపై ఆవులు తిరగడం వలన ట్రాఫిక్‌కి తీవ్ర ఆటంకం కలిగి రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్ల మీద అనధికారికంగా వదిలిన ఆవులను జీఎంసీ గోశాలకు తరలిస్తున్నామన్నారు. గుంటూరు నగర ప్రజల చిరకాల వాంఛ అయిన శంకర్ విలాస్ ఆర్ఓబీ నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం, గుంటూరు ఎంపీ, కేంద్ర మంత్రి కృషితో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. సాంకేతికంగా వంతెన నిర్మాణం ఆర్ అండ్ బీ చూస్తున్నప్పటికీ విస్తరణ ప్రభావిత భవనాలకు నష్టపరిహారం జీఎంసీ భాధ్యత అని ఇప్పటికే స్టేక్ హోల్డర్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వారిలో కొందరు ఆర్‌యూబీ ప్రతిపాదిస్తున్నారని, ఏమైనా త్వరలో ప్రజాప్రతినిధులు, కేంద్ర మంత్రి నేతృత్వంలో అతి తక్కువ నష్టంతో మెరుగైన నిర్ణయం జరుగుతుందని తెలిపారు. శంకర్ విలాస్ వంతెన పనులు ప్రారంభమైతే నగరంలో సుమారు 1 నుంచి 2 ఏళ్లు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రధానంగా రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు అత్యావశ్యకమన్నారు. ఇప్పటికే అమరావతి రోడ్, ఓల్డ్ క్లబ్ రోడ్ ఆక్రమణల తొలగింపు చేపట్టామని, సోమవారం నుంచి గుజ్జనగుండ్ల నుంచి లాడ్జి సెంటర్ వరకు డ్రైన్, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు ప్రారంభించామని, దశలవారీగా నగరంలోని అన్ని రోడ్లలో చేపడతామని తెలిపారు. నగరంలో ప్రస్తుతం తాగునీటి పైప్ లైన్లు చాలా ప్రాంతాల్లో పాతవి అవ్వడం వలన సరఫరాలో సమస్యలు వస్తున్నాయని, అమృత్, ఏఐబీ ద్వారా రాబోవు 50 ఏళ్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. పాత పైప్ లైన్‌లను కూడా మార్చి నూతన లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిశంబర్ చివరి నాటికి గోరంట్ల కొండమీద ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

అసత్య, నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

పత్తి కొనుగోళ్లలో సీసీఐ అధికారి నిరాసక్తతపై కేంద్రానికి పెమ్మసాని ఫిర్యాదు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడంపై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అసహనం వ్యక్తం చేశారు. ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా నెలకొన్న సమస్యలపై రైతులతో కూడా ఆయన ఫోన్ ద్వారా మాట్లాడారు. కాగా పత్తి కొనుగోళ్లపై గుంటూరు సిసిఐ జనరల్ మేనేజర్ నిరాసక్తత ప్రదర్శిస్తున్నారని, తమను ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఈ సందర్భంగా పెమ్మసాని దృష్టికి తీసుకెళ్లారు. కాగా సంబంధిత సమస్యపై అధికారులతో చర్చించిన అనంతరం సిసిఐ జీఎం నిర్లక్ష్య ధోరణి అడుగడుగునా ప్రస్ఫుటమవడంతో కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, సీసీఐ సీఎండీ గుప్తా దృష్టికి ఈ సమస్యను పెమ్మసాని తీసుకువెళ్లారు. జీఎం వ్యవహార తీరుపై ఫిర్యాదు చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ సిసిఐ సీనియర్ అధికారిని రంగాల్లోకి దింపింది. పత్తి కొనుగోళ్లకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఏపీ మెడిజిల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా సోమవారం భాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని కార్యాలయంలో కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారుల మధ్య ఆయన బాధ్యతలు స్వీకరించారు. 1984లో ఏర్పాటు చేసిన ఈ కార్పొరేషన్ వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా డ్రగ్స్, సర్జికల్, వినియోగ వస్తువులు, సామగ్రి స్వీకరణ, పంపిణీ చేస్తుంది. ఈ కార్పొరేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ల నేతృత్వంలో కొనసాగుతుంది. ఈ కార్పొరేషన్ ముగ్గురు చీఫ్ ఇంజనీర్ల నేతృత్వంలో మంగళగిరి ప్రధాన కార్యాలయంగా, సూపరింటెండింగ్ ఇంజనీర్ల నేతృత్వంలో ఏడు నిర్మళ్ళు నిర్వహిస్తారు. ప్రతి జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల నేతృత్వంలో 13 డివిజన్లుగా విస్తరించి ఉన్నది. సెంట్రల్ మెడిసిన్ స్టోర్ కేంద్రీయ మందుల గిడ్డంగి ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పర్యవేక్షణలో నిర్వహిస్తారు. ఇద్దరు లేదా ముగ్గురు ఫార్మసీ ఆఫీసర్ల సహాయంలో జిల్లాలోని ఆసుపత్రులకు మందులు మొదలైన వాటిని పంపిణీ చేయడం జరుగుతుంది.

జీఓ రాకుంటే 20 తర్వాత సమ్మెలోకి

చల్లా చిన ఆంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని సివిల్ సప్లయీస్ కార్మికుల కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఈ నెల 20 తర్వాత పూర్తిస్థాయి సమ్మెలోకి వెళ్లేందుకు కార్మికులు సన్నద్ధమవుతున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు తెలిపారు. గుంటూరులోని జిల్లా సివిల్ సప్లయీస్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. కూలి రేట్ల అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి 11 నెలలు పూర్తి అవుతోందని... యూనియన్‌తో జరిపిన చర్చల్లో భాగంగా జీఓను వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లయీస్ యాజమాన్యం ఇప్పటివరకు జీఓను విడుదల చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సివిల్ సప్లయీస్ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, పని భద్రత, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్ సాధనకు ఈ నెల 20 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పనిబంద్ సమ్మె చేపడతామన్నారు. యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు మాట్లాడుతూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, సివిల్ సప్లయీస్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, వెంటనే కొత్త కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని కోరారు. సివిల్ సప్లయీస్ కార్మికుల సమ్మె గురించి రాష్ట్ర ప్రభుత్వానికి, సివిల్ సప్లయీస్ యాజమాన్యం, రాష్ట్ర అధికారులకు తెలియజేయాలని కోరుతూ జిల్లా మేనేజర్ గిడ్డి శ్రీలక్ష్మీకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోట్ల మరియదాసు, దానం, దేవిడ్, కాంతారావు, సురేష్, బుజ్జి, జాన్ బాబు, శీను, మరియబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల కోసం రోడ్డెక్కిన మహిళా లోకం

విశాలాంధ్ర-దాచేపల్లి: సీపీఐ పిలుపు మేరకు సోమవారం రాష్ట్రంలో మహిళా లోకం కందం తొక్కింది. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ ప్రాంతం వరకు వందలు, వేలాది, లక్షలాది ప్రజలు, మహిళలు సహ పార్టీ సైన్యం రోడ్డెక్కింది. దాంతో గ్రామాలు, నగరాల్లో ప్రధాన రహదారులన్నీ ఎరుపెక్కాయి. అధికార పార్టీకి ఎర్ర జెండాల రెపరెపలు సమస్యల వర్షం కురిపించింది. వాటిని తక్షణమే పరిష్కరించాలని గొంతుకలన్నీ ఒక్కటై నినాదాలతో కూడిన డిమాండ్లు చేశారు. దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని సీపీఐ కాలనీలో దశాబ్దానికి పైబడి వందలాది మంది నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు, మహిళలు రేకులు, పూరి గుడిసెల్లో నివసిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. సీపీఐ పిలుపుతో వారంతా ఒక్కటై కదిలారు. కాలనీ నుంచి రోడ్డెక్కి ఎర్ర జెండాలు చేతబట్టి గ్రంథాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సీపీఐ దాచేపల్లి మండల సెక్రెటరీ, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మండపాటి రమణారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ షేక్ అబ్బాస్, రాష్ట్ర నాయకురాలు లంకా శాంతి తదితరులు మాట్లాడుతూ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాటిలో పక్కా గృహాల నిర్మాణం కోసం కూడా రూ 5 లక్షల మంజూరు చేయాలని పేర్కొన్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యంతో పాటు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంకా అర్హులైన ఇళ్ళు లేని నిరుపేద కుటుంబాలకు నివేశనా స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలను సకాలంలో పరిష్కరించకపోతే మళ్లీ రోడ్డెక్కి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం దాచేపల్లి ఒకటో సచివాలయం కార్యదర్శి శివరామకృష్ణ, వీఆర్వో కృష్ణప్రసాద్ ను కలిసి వందలాది అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ గాలీసా, ఎడ్ల భాస్కర్, కోళ్ళూరి నరసింహారావు, గంగారం మీరావలీ, రామయ్య, కొండలు, నాసరయ్య, వెంకటేశ్వర్లు, మరియదాసు, సుభానీ, భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు

విశాలాంధ్ర - కారంపూడి : ఇంటి స్థలాలు లేని సుమారు 500 మంది నిరుపేద మహిళలతో కలిసి ఇంటి స్థలాలకై గ్రామ సచివాలయాల వద్ద సీపీఐ ఆందోళన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించి, ప్రభుత్వమే ఇంటి నిర్మాణన్ని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కల్పిస్తున్న పనిదినాలు రోజుకు రూ.300 ఇవ్వాలన్నారు. పనికి రాని వాళ్లతో అధికారులు చేతులు కలిపి వారికీ మస్టర్‌లు వేసి డబ్బులు పంచుకుంటున్నారని వారు ఆరోపించారు. నిజమైన కూలీలను గుర్తించి వారికీ మాత్రమే పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మహిళందరు సీపీఐ నాయకులతో కలిసి కారంపూడి సర్పంచ్ బాణావతు సరస్వతి బాయ్ బాలునాయక్ కు దరఖాస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సురె హనుమంతరావు. మహిళ అధ్యక్షురాలు ఏకే నాగమణి, సుభాని, జింకల కోటేశ్వరరావు, గాలం శ్రీను, చెన్నయ్య, నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెదకాకానిలో: మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నివేశన స్థలాల కోసం గ్రామ

సచివాలయాల్లో అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పెదకాకాని సీపీఐ గ్రామ కార్యదర్శి డేవిడ్ రాజు అధ్యక్షత వహించగా సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా సచివాలయం 5లో లబ్ధిదారుల అర్జీలు ఇవ్వటం జరిగిందన్నారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. దీంతో చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులుపడుతున్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్థలాలను కేటాయించి గృహం నిర్మించుకునే వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, శ్రీనివాసరావు, మరియమ్మ, కావేరి, కమల, సరిత, ఏసమ్మ, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో: పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి

ముప్పాళ్ళ శివశంకరరావు కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పొన్నెకల్లు గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పేదలకు మూడు సెంట్లు స్థలాన్ని ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కార్యక్రమంలో భాగంగా పేదలకు త్వరితగతిన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి షేక్ జానికి ఇళ్ల స్థలాల అర్జీలను అందజేశారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో మంచినీటి కొరతను చేర్చాలని మరో అర్జీ అందజేశారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని సీపీఐ ఇన్ చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం సచివాలయాలలో పేదలను సమీకరించి ఇళ్ల స్థలాలపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం కేటా యించి ఇల్లు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం అన్ని విధాలుగా పెరిగిందని, అందుకు తగ్గట్టు ఇచ్చిన హామీ మేరకు రూ.ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి గ్రామీణ పేదలకు మూడు సెంట్లు పట్టణ పేదలకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు. అవసరమైన రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. వీటన్నిటి సాధన కోసం సీపీఐ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందన్నారు. అనంతరం తహశీల్దార్ షేక్ హుస్సేన్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏవైఐఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుబాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని పలు సచివాలయాల్లో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో అర్జీదారులతో కలిసి అర్జీలు అందజేశారు. స్థానిక శారదాకాలనీ సీపీఐ మామిళ్ళపల్లి మాలకొండయ్య స్థూపం వద్ద నిరుపేదల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ నగరంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయిస్తూ వాటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు చొప్పున నిర్మాణ వ్యయానికి సంబంధించిన సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని ఆయన కోరారు. అనంతరం సచివాలయాల వారీగా నివేశన స్థలాలు, ఇంటి నిర్మాణం కోసం సేకరించిన దరఖాస్తులను శారదాకాలనీ పరిసర ప్రాంతాల్లోని సచివాలయాల్లో అందజేశారు. తొలుత సీపీఐ ఆధ్వర్యంలోని ఇల్లు లేని నిరుపేదలు పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చల్లా మరియదాసు, పలు డివిజన్ల కార్యదర్శులు విరిగినేని వెంకటేశ్వరరావు, దండు రవి, రాగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే 22వ వార్డులో సీపీఐ శాఖ కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో సచివాలయంలో అర్జీలు అందజేశారు. 57వ వార్డు నగర కార్యవర్గ సభ్యులు చల్లా మరియదాసు ఆధ్వర్యంలో పేద ప్రజలు సచివాలయంలో ఇంటి నివేశన స్థలాల కోసం అర్జీలు ఇవ్వడం జరిగింది. పాత గుంటూరులోని 18వ సచివాలయంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, చెవుల పున్నయ్య, అమీర్ వలి, అంకమ్మ, యేసు తదితరులతో కలిసి కోట మాల్యాద్రి అర్జీలు సచివాలయం సిబ్బందికి అందజేశారు.

పొన్నూరు : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇండ్లు లేని నిరుపేద లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పొన్నూరులో 25వ వార్డు సచివాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించటం జరిగినది. ధర్నాకు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాపూరి సుగుణ అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం కేటాయించి గృహాలు నిర్మించి ఇస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు, సెంటున్నర స్థలములో పేదలు ఎలా నివసిస్తారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తామన్న మాట నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ధర్నాలో అయ్యప్ప, వలి, మున్నీ, మోతి, కోటేశ్వరమ్మ, జరీనా, గౌశ, లక్ష్మి హసీనా, బేగం పాల్గొన్నారు.

తుళ్లూరు : మండలంలో రాయపూడి గ్రామం, బోరుపాలెం గ్రామంలో అర్హులైన పేదలందరికీ స్థలాలు ఇవ్వాలని కోరుతూ గ్రామ సచివాలయ కార్యదర్శికి వినతి పత్రాలు, ఇళ్ల స్థలాల అర్జీలను ఇవ్వటం జరిగింది. కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలని అదేవిధంగా ఇసుక, ఇటుక, సిమెంటు, రాడ్లు ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి పేదలకు గూడు నిర్మించే దానికోసం పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, కంభంపాటి దేవుని దయ, మహిళా సమైక్య నాయకులు తోకల అనురాధ, తోకల జయమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి : ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ సత్తెనపల్లి శాఖ డిమాండ్ చేసింది. సోమవారం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలాలను నిరుపేదలకు ఇస్తామని ఎన్నికల

వాగ్దానాలు చేశారు. వాటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ సత్తెనపల్లి కార్యదర్శి యిర్మీయా డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి అధిష్టానం ఆదేశాల మేరకు సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి యిర్మీయా పట్టణంలోని వివిధ వార్డులలో తిరిగి నిరుపేదల దగ్గర నుండి ఇళ్ల స్థలాల నిమిత్తం అర్జీలు తీసుకొన్నారు.

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు సచివాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో సుమారు 50 వేల మంది ఇల్లు లేని పేదలు ఉన్నారని వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలందరికీ స్థలాలు పంపిణీ చేసేవరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి వదిన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, షేక్ జాన్ సైదా, బొడ్డు అంజిరెడ్డి, ఫాతిమా, హుస్సేన్, బి లక్ష్మి పాల్గొన్నారు.

పొన్నూరు: పేదలకు ఇళ్ల స్థలాల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ములుకుదురు గ్రామ సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సీపీఐ కార్య దర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల లబ్ధిదారుల్లో 90శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటా యించి గృహం నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపా యలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లి వెంకటేశ్వరరావు బాసీదు, బ్రహ్మయ్య కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి: నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం సచివాలయాలలో పేదల నుంచి సమీకరించి ఇళ్ల స్థలాలపై 14 వ సచివాలయం వద్ద నిరసన తెలిపారు. అంతకుముందు సీతానగరంలో పేదల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇంటి నిర్మాణ వ్యయం అన్ని విధాలుగా పెరిగిందని, పెరిగిన నిర్మాణ వ్యయానికి తగ్గట్టు, ఇచ్చిన హామీ మేరకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, శీలం శ్యామ్, శీలం అనిల్, సిపిఎం నాయకులు వెంకయ్య, మహిళలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, ఇల్లు కట్టుకోవ డానికి 5 లక్షలు ఇవ్వాలని ప్రత్తిపాడు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రత్తిపాడు సచివాలయ కార్యాలయం వద్ద ఇన్చార్జి సెక్రెటరీ షేక్ ఖాజా కు వినతి పత్రం అందజేశారు. వ్యక్తిగత అర్జీలు కూడా అందజేశారు. ఈ ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సెక్రెటరీ మేడా హనుమంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తన్నీరు ప్రభుదాస్, గోపిరెడ్డి నాగిరెడ్డి, సిద్ది రవి, పి వీరా రావు, పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వర్సిటీ మహిళా కబడ్డీ పోటీల్లో ఎస్‌ఆర్‌జీఈసీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: జె.యన్.టి యూనివర్సిటీ కాకినాడ వారు రైస్ కృష్ణ సాయి ప్రకాశం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఒంగోలు లో ఈ నెల 16 మరియు 17 వ తారిఖలలో నిర్వహించిన అంతర్ కళాశాలల కబడ్డీ మహిళల పోటీలలో మొదటి మ్యాచ్ తిరుమల ఇంజనీరింగ్ కళాశాల గుంటూరు జట్టు తో తలబడి 40-28. పాయింట్లతో గెలిచి రెండో మ్యాచ్ మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల కందుకూరు పై 30-20. పాయింట్లతో సెమీ ఫైనల్ లో వాసవి ఇంజనీరింగ్ కళాశాల తాడేపల్లి గూడెం పై 25-23 పాయింట్లతో ఫైనల్ మ్యాచ్ లో సెయింట్ మెరిస్ ఇంజనీరింగ్ కళాశాల గుంటూరు పై 33-21 పాయింట్లు తో గెలపొంది ప్రథమ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి కరుణ కుమార్ తెలియజేసారు. ఈ కళాశాల టీములు గతములో జె.యన్.టీ యూ కాకినాడ వారు నిర్వహించిన క్రీడల్లో అత్యంత ప్రతిభ కనపర్చి అత్యధిక బహుమతులు గెలుపొందారని ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేసారు. ఈ కబడ్డీ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనపర్చి టీమ్ విజయానికి దోహద పడిన కోట.అనిత నాల్గవ సంవత్సరం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు కె.పూజిత నాల్గవ సంవత్సరం ఇ. సి. ఇ విద్యార్దినులు యూనివర్సిటీ టీమ్ కు సెలెక్ట్ అయ్యి ఈ నెల 26 నుంచి 30 వరకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కొట్టాయం లో జరుగు దక్షణ భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొంటారు అని తెలియజేశారు. ఈ బహుమతులు సాధించిన క్రీడాకారులునీ మరియు కళాశాల వ్యాయామ అధ్యాపకులను ఎమ్.శివశంకర్, జి.వెంకటేష్ మరియు డి.పూజితలను కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి.కోదండ రామారావు, డా.యం.అర్.సి హెచ్ శాస్త్రి మరియు అడ్వైజర్ టూ ది మేనేజ్మెంట్ డా. పి రవీంద్ర బాబు, హెచ్ఒడిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బ%శీ%ది అభినందించారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- స్పోర్ట్స్ కరాటే డో ఆసోసియోషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్ షిప్ ప్రెసిడెంట్ కప్ 2024 పోటిలో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థిని పి యోక్షిత రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాదించిందని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సోమవారం పాత్రికేయులకు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా విజయ వాడ పడమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం నందు ఆంధ్రప్రదేశ్ కరాటే వారు ఇండియా అర్గనైజేషన్ అనుబంద సంస్థ అయిన స్పోర్ట్స్ కరాటే డో ఆసోసియోషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే ఈ నెల 17 వ తేదిన నిర్వహించడం జరిగిందని కిషోర్ తెలిపారు. ఈ కరాటే పోటిలలో వివిద రాష్ట్రాల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గోన్నారని, అందులో పాల్గొన్న కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థిని పి యోక్షిత (5వ తరగతి) 14 సంవత్సరాలు కటా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిందన్నారు. ఈ విద్యార్థిని హైదరాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి కరాటే పోటిలలో అర్హత సాధించడం ఆనందదాయకమని అన్నారు. ఇంతటి ప్రతిభను కనబరిచిన విద్యార్థిని పి యోక్షితను, విద్యార్థినికి తర్ఫీదునిచ్చిన కోచ్ ఎస్ వెంకటేశ్వరరావును పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, పాఠశాల సెక్రెటరి కెఎస్‌వి జి శోభ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

డ్రాయింగ్ పోటీల్లో 'శారదా విద్యాసంస్థల' ఇంటర్ విద్యార్థిని జాస్మిన్‌కు ప్రథమస్థానం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : శారదా విద్యా సంస్థలలో" జూనియర్ ఇంటర్ బై.పి.సి చదువుతున్న విద్యార్థిని షేక్ జాస్మిన్ ఈ నెల 14న బాలల దినోత్సవం సందర్భంగా అనంత డైమండ్స్ ఆధ్వర్యంలో డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ అకాడమీ వారిచే ఆంధ్రా తెలంగాణా రాష్ట్రాలు ఉమ్మడిగా విజయవాడలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నందు ప్రపంచ శాంతి నేపథ్యంపై నిర్వహించిన ప్రథమ స్థానాన్ని సాధించింది.తమ విద్యార్థిని షేక్ జాస్మిన్ రాష్ట్రస్థాయిలో జరిగిన డ్రాయింగ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇకపై జరిగే పోటీలలో కూడా ప్రథమ స్థానంతో పాటు మరెన్నో పతకాలను సాధించాలని, విద్యార్థులు అటు చదువు, ఆటలతో పాటు లలిత కళల పట్ల వారిక ఉండే ఆసక్తి వారి మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలుపుతూ శారద విద్యాసంస్థల ఛైర్మన్ డా? వై రమేష్ బాబు మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి షేక్ జాస్మిన్ని అభినందించారు. షేక్ జాస్మిన్ రాష్ట్రస్థాయిలోనే కాక, అటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రథమవిజేతగా ఉండటమే కాక మరెన్నో పతకాలను కూడా సాధించాలని, క్రీడలు మరియు లలితకళల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలని కోరుతూ, అభినందించారు. అంతేగాక ఆటలతో మానసిక శారీరక ఆహ్లాదకరమైన వికాసాన్ని పొందవచ్చని కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్.కె. ప్రసాద్ కళాశాల జి.యమ్.జి.వి రావు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు షేక్ జాస్మిన్ని అభినందించారు.

రాష్ట్రస్థాయిలో పెడసనగల్లు విద్యార్థికి వెయిట్ లిఫ్టింగులో రెండవ స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి : 68వస్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర

ప్రదేశ్ ఇంటర్ డిస్టిక్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కృష్ణాజిల్లా మొవ్వ మండలం పెడసనగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి ఆరేపల్లిదుర్గారావు (10వ తరగతి) రాష్ట్రస్థాయిలో రెండవ స్థానాన్ని సాధించాడు. అండర్ 17 బాలుర విభాగంలో గుడివాడలో నిర్వహించిన ఈ సెలక్షన్స్ లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందిన విద్యార్థిదుర్గారావుతో పాటుఫిజికల్ డైరెక్టర్ బి నాగ శివలను సోమవారం ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల శిరీష అభినందించారు. అండర్ 17 బాలికల విభాగంలోత్రోబాల్. పోటీలలోరాజులపాటి మౌనిక ప్రతిభ కనపరిచిరాష్ట్రస్థాయికిఎంపికవగాఆ విద్యార్థినిను కూడా అభినందించారు.

'రావే'పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ (రావే) కార్యక్రమంపై బాపట్ల వ్యవసాయ కళాశాల బీఎస్సీ (అగ్రికల్చర్) నాలుగవ సంవత్సరం విద్యార్థినులు కృష్ణాజిల్లాకాజగ్రామంలో సోమవారం పలు అంశాలపై వ్యవసాయదారులకు అవగాహన కల్పించారు. ఆ విద్యార్థినులుజి.బృహతి, లక్ష్మీశ్రీజ, మానస, నీహారిక, నాగ జయశ్రీ లు వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ ప్రాంగణంలో రైతులకు గ్రామ చిత్రపటం పై అవగాహన కల్పించారు. రంగవల్లులతోగ్రామ చిత్రపటాన్ని నేలపై చిత్రీకరించి రైతులకు దాని గురించి సవివరంగావెల్లడి చేశారు. రావే కార్యక్రమంలో భాగంగా పార్టిసిపేటరీరూరల్ అప్రైజర్ ద్వారా వ్యవసాయానికి సంబంధించిన విషయాలను కూడా వివరించారు. ఇదే సమయంలో గ్రామంలో సాగు అయిన పంటల సరళిని సేకరించిపంటలలో మెలకువలపైపలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ నవీన్, అభ్యుదయ రైతు పేకేటి సీతారామిరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో ఏడుగురు ఎంపిక

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా లో 7 గురు ఎంపికైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సాయిదా అయాన్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు 34 మంది హాజరు కాగా 3 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది రాజేష్,వంగా. బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5వ తేదీన సోమవారం మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో కాలేజీని విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఆ గ్రంథాలయ పాలకురాలుతూములూరి కృష్ణ కుమారి ఆధ్వర్యంలో క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు"సుస్థిర అభివృద్ధి-ప్రాముఖ్యత", వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులకు "కృత్రిమ మేధస్సు-ప్రయోజనాలు, నష్టాలు"అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆయా కళాశాల అధ్యాపకులు పర్యవేక్షించారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల విద్యార్థుల విజయం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకురాలు ఈ నెల 15, 16 వ తేదీలలో కాకినాడలోని సూరపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో నిర్వహించబడిన జాతీయ సదస్సులో పాల్గొని విజయం సాధించారు. ఈ సదస్సు కంప్యుటేషనల్ ఏడ్వాన్స్మెంట్ ఇన్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఫార్మాస్యూటికల్ ఎక్సలెన్స్ అనే అంశం పై నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన అధ్యాపకురాలు టి. కుందన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓరల్ ప్రెసెంటేషన్ ను ప్రదర్శి%శీ%చి మూడవ బహుమతి గెలుచుకున్నారు. బి. ఫార్మశి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సైంటిఫిక్ మోడల్ ప్రదర్శన చేసి వై. శరణ్య తదితరులు రెండవ బహుమతిని మరియు బాజీమా తదితరులు మూడవ బహుమతుని మరియు సా%శీ%స్మృతిక ప్రదర్శనను చేసి మహిళల జట్టు రెండవ స్థానంలో గెలుపొ%శీ%దారు. విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు మొమెంటో ఇచ్చి బాహుకరించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ . లక్ష్మణ రావు, అధ్యాపకులు డా. అమీనాభి, డా. %ూ%. రవీష, డా.టి. ప్రశాంతి, డా.టి. బాలకృష్ణ, బి. సత్య శ్రీ, టి. శ్రావణి, డా. ఎ. సాయి దాత్రి, డా.వి. రజిని, వి.ఎల్ వినోద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

బాలలు అపరిచితలతో అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలలు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని మానవ అక్రమ రవాణా నిర్మూలన విభాగం ఎస్.ఐ. కె వి సుబ్బారావు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు భాగంగా 5వ రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్,పోలీసు శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రభుత్వ శాఖలు,స్వచ్ఛంద సంస్థల వారి సంయుక్త నిర్వహణలో మొగల్రాజపురం లో గల బిఎస్ఆర్కె ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బారావు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల వలలో పడి బాలలు మోసపోతున్నారు అలాంటి అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని మాయమాటలకు మోసపోవద్దని, ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే పెద్దలకు, తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని పోలీస్ 100/112,ఉమెన్ హెల్ప్ లైన్ 181 అని తెలియజేయాలని కోరారు.బాల్యవివాహాలు లేని బాల కార్మికులు లేని బాలలపై హింస లేని సమాజాన్ని అందరి సహకారంతో నిర్మించవచ్చని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ. రమేష్ అన్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పట్ల బాలల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ అలాగే బడి ఈడు పిల్లలు బాల కార్మికులుగా ఉండకూడదని బాలలందరూ బడిలోనే ఉండాలన్నారు.బాలలపై లైంగిక వేధింపులు,శారీరక వేధింపులు ఉండకూడదని తెలిపారు, బాలలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బర్డ్స్ సంస్థ సెక్రటరీ కోటే ప్రకాష్ కుమార్,ప్రధానోపాధ్యాయులు నాగరాజు,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్ కుమార్,బాలల హక్కుల కార్యకర్తలు పెండ్యం విజయ్ కుమార్,పి సందీప్ కుమార్,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మలబార్‌లో స్వర్ణాకృతి ఆభరణాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ

లబ్బీపేట: మలబార్ గోల్డ్ డైమండ్స్, ఎంతో ప్రత్యేకమైన కొత్త 'సేకరణ' 'స్వర్ణాకృతి' షోరూమ్‌లో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మలబార్ మానేజ్మెంట్ బృందం, స్టోర్ హెడ్, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రియ మాట్లాడుతూ మలబార్ లో అన్ని వేడుకులకు తగిన విధంగా ఆభరణాలు లభిస్తాయన్నారు. అనంతరంముఖ్య అతిథులు వైనవి,సన, సిరిలు మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా మలబార్ జ్యూయలరిలో ప్రపంచ స్థాయి జ్యూయలరి లభిస్తుందన్నారు. స్వర్ణాకృతి' శ్రేణి ప్రారంభోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మదల్ మాట్లాడుతూ, హస్తకళలతో తయారు చేసిన ప్రతి స్వర్ణాకృతి' బంగారు ఆభరణంతో, అందంతో పాటు, వారసత్వాన్ని గాంభీర్యాన్ని వేడుకగా జరుపుకుంటాము ఆధునికతను ఆలింగనం చేసుకుంటూ సంప్రదాయాన్ని మెచ్చే మహిళలకు ఈ సేకరణ ఒక నివాళి మా కస్టమర్లకు మలబార్ గోల్డ్ డైమండ్స్ పట్ల ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడమే కాకుండా, నాణ్యత పారదర్శకత మరియు విలువకు సంబంధించిన మా వాగ్దానాన్ని స్వర్ణాకృతి' ప్రతిబింబిస్తుంది' అన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, ఆయాలు, నైట్ వాచ్ మెన్ లకు నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. మోపిదేవి ,చల్లపల్లి మండలాలకు చెందిన పలువురు పారిశుద్ధ్య కార్మికులు ,ఆయాలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి సహకరించాలని సోమవారం సురేష్ బాబుని కలిసి కోరారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, వాచ్ మెన్ లు కేవలం నెలకు ఆరువేల రూపాయల జీతంతో రోజంతా స్కూళ్లలో విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. సమయానికి వీరికి జీతాలు అందకపోవటం వల్ల వీరి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరికి ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సురేష్ బాబు కోరారు. పారిశుద్ధ్య కార్మికుల విలువైన సేవలను గుర్తించి ప్రభుత్వం వీళ్ల వేతనాలు రెట్టింపు చేయాలని అన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ,సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లినట్లు, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించేలా హామీ ఇచ్చినట్లు సురేష్ బాబు పేర్కొన్నారు.

నగరంలో 25వ ఏప్రిలియా ఆర్ఎస్457ను డెలివరీ చేసిన ఇన్నోవియా మోటార్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పియాజియో ఇండియా యొక్క ప్రతిష్ఠాత్మక ద్విచక్ర వాహన బ్రాండ్‌లు వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత రిటైలర్ అయిన ఇన్నోవియా మోటార్స్, బెంజ్ సర్కిల్‌లోని తమ ప్రీమియం షోరూమ్‌లో నగరంలోని 25వ ఏప్రిలియా ఆర్ఎస్457ని వలిశెట్టి వెంకటేష్‌కి డెలివరీ చేసింది. ఈ వాహనాన్ని ఇన్నోవియా మోటార్స్ సీఈవో ఎ. వినోద్ రెడ్డితో కలిసి ఎస్‌బీఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బాబురావు ఆయనకు అందజేశారు. ఏప్రిలియా ఆర్ఎస్ 457 రేసింగ్ స్ట్రిప్స్, ఒపలెసెంట్ లైట్, ప్రిస్మాటిక్ డార్క్ అనే మూడు విభిన్న రంగులతో వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో రూ. 4.11 లక్షల ఎక్స్ షోరూమ్ ధరను ఇది కలిగివుంది.

ఇండోర్ నెట్‌వర్క్ అనుభూతిని మెరుగుపరచిన వి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 20కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వి ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 పైగా సైట్లలో సమర్థమంతమైన 900 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చింది. దీనితో పాటు వి గిగానెట్ నెట్‌వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్‌ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా 5,000 పైగా సైట్లలో 2500 ఎంహెచ్‌జెడ్ బ్యాండ్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా బి తమ స్పెక్ట్రంను 10 ఎంహెచ్‌జెడ్ నుంచి 20 ఎంహెచ్‌జెడ్ కి పెంచుకుంది.

కోల్గేట్ ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌తో ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన డెంటల్ స్క్రీనింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు ఓరల్ హెల్త్ ప్రయాణంలో విజేతగా నిలిచే లక్ష్యంలో భాగంగా, దేశంలోని ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ కోల్గేట్-పామోలివ్ (ఇండియా) లిమిటెడ్, సరికొత్త రూపంలో ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌ను ప్రారంభించామని ప్రకటించింది. భారతదేశంలో ఓరల్ హెల్త్ కేర్‌కు సంబంధించిన అవగాహనను, సేవల అందుబాటు మధ్య అంతరాన్ని తగ్గించడానికి సాంకేతికతను వినియోగించుకుంటూ, ఓరల్ హెల్త్‌కు ప్రాధాన్యతనిచ్చేలా భారతీయులను ప్రోత్సహించడం ఈ ప్రత్యేకమైన ఏఐ ఎనేబుల్డ్ చొరవ లక్ష్యం. ఈ చొరవ పర్యావరణ వ్యవస్థ నిర్మాణం, సైన్స్ నేతృత్వంలోని ఆవిష్కరణలతో భారతదేశంలోని వినియోగదారుల ఓరల్ హెల్త్ స్థితిని పెంపొందించేందుకు కోల్గేట్ నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది.

ఇంటరాక్ట్ ఫ్యూచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): లీగల్ టెక్నాలజీ అండ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లో అగ్రగామిగా ఉన్న శ్రీవఙ్శ్రీవస్త్రం.ఖఃఐ విప్లవాత్మక ఫీచర్ ఇంటరాక్ట్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. డాక్యుమెంట్ వర్క్ ఫ్లోలను న్యాయ నిపుణులు నిర్వహించడం, విశ్లేషించడం, ఆప్టిమైజ్ చేసే విధానాలలో కొత్త మార్పు తీసుకురావడానికి ఇది రూపొందించబడింది. lexlegis.ai శక్తివంతమైన న్యాయ పరిశోధన సాధనంగా మరింత అభివృద్ధి చేస్తూ ఇంటరాక్ట్ ఒక కొత్త పరిణామాన్ని ఆవిష్కరిస్తోంది. ఇంటరాక్ట్ ప్రధాన లక్ష్యం న్యాయవేత్తలకు బుద్ధిమంతమైన పరికరాలతో సహాయం చేస్తుంది. ఒక సరళమైన ఇంటర్ఫేస్ తో, వినియోగదారులు ఇప్పుడు లీగల్ డాక్యుమెంట్లను సరిపోల్చడం, డాక్యుమెంట్ అనువాదం, రిస్క్ అనాలిసిస్ తదితర సేవలను ఇది అందిస్తుంది.

లయన్స్‌క్లబ్ పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వెణు తురుమిల్లు గ్రామంలో పశు వైద్య చికిత్స శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ వినిగిరి బంగార్రాజు, మల్లేశ్వరి దంపతుల ఆర్థిక వితరణతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజెఎఫ్ డిసి కమిటీ చైర్మన్ లయన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అలాగే ఈ పశు వైద్య చికిత్స శిబిరంలో సుమారు 88 పశువులకు పరీక్షలు నిర్వహించి 12,000 రూ. విలువ గల మందులను పశు పోషకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ సభ్యులు రావి కృష్ణారావు, పెరుమాళ్ళు, వైపిసి ప్రసాద్, విశ్వేశ్వరరావు, సుభాష్ చంద్ర బోస్ పాల్గొన్నారు.

పెండ్యాలలో ఇరు వర్గాల పోరు

విశాలాంధ్ర- కంచికచర్ల: పెండ్యాల గ్రామంలో నిన్న ఉదయము నయీముద్దీన్ అనునతను తన బైక్ పై కాలనీ లో ఉన్న తన ఇంటికి వెళు తుండగా బుడేఖాన్ ఇంటి వద్దకు వచ్చేసరికి మలక్ బషీర్ కారులో తన కారు డ్రైవర్ సలీం,నయీముద్దీన్ బైకు కు అడ్డుపెట్టి బైకును ఆపగా,ఎందుకు ఆపావని నయీముద్దీన్ సలీంని ప్రశ్నించగా,కారు లోపల నుండి సలీం కిందికి దిగి నయీముద్దీన్ అసభ్యకర పదజాలంతో దూషిస్తూ నీ అంతు చూస్తాను అని వార్నింగ్ ఇస్తూ కొట్టటానికి పైకి రాగా,ఇంతలో చుట్టుపక్కల వారు వచ్చి కేకలు వేయగా సలీం అక్కడి నుంచి వెళ్లిపోయినాడు.ఈ విషయం గురించి నయీముద్దీన్ అతని తమ్ముడైన షేక్ షబ్బీర్ భాష అదే గ్రామానికి చెందిన దిలావర్,జమీల్ అహ్మద్ అను వారితో కలిసి ఫిర్యాది ఇంటి వద్ద సుమారు సాయంత్రం 4.00 గంటలకు మాట్లాడుతుండగా ఉదయం జరిగిన గొడవను పురస్కరించుకొని మలక్ బషీర్ అతని డ్రైవర్ అయిన సలీం మరియు కొంతమంది అనుచరులతో వచ్చి కర్రల తో నయీముద్దీన్ మరియు అతని తమ్ముడు సబ్బీర్ పాషా, దిలవర్,జమీలహ్మద్ మీద ఘర్షణలు,తోపులాటలు దాడి చేయగా సదరు గొడవలో వారికి గాయాలు అవ్వగా వారిని నంది గామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసారు.కంచికచర్ల పోలీసు వారు ఇరువర్గాల రిపోర్టులపై సమగ్ర విచారణ ప్రారంభించారు.

వలంటీర్లకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కంచికచర్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ పిలుపులో భాగంగా నందిగామ నియోజ కవర్గ పరిధిలోని గ్రామాల, పట్టణాల వలంటీర్స్ తో కలిసి స్థానిక ఎమ్మార్వో సురేష్ బాబు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఏఐవైఎఫ్ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి మన హనుమంతరావు మాట్లాడు తూ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సమా వేశాలు జరుగుతున్న సందర్భంలో ఎన్నికల సమయంలో తమరు వాలంటీర్స్ కు న్యాయం చేస్తానని 10 వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తానని హామీ ఇచ్చారు. కావున అసెంబ్లీ సమావేశాలలో వాలంటీర్స్ కి న్యాయం చేయాలని పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాల ని బకాయి పడ్డ ఐదు నెలల వేతనం చెల్లించాలని రాజకీయ ఒత్తిళ్లకు రాజీనామా చేసిన వాలంటీర్ల ను కొనసాగించేలా మానవత దృక్పథం తో చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ గ్రామ వాలంటీర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర - పమిడిముక్కల: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సోమవారం పమిడిముక్కల గ్రంథాలయం లో విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం డిబేట్ లలో పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి షరీఫ్ తెలిపారు. ఈ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన గనులు

విశాలాంధ్ర-ఘంటసాల: కొడాలి శాఖ గ్రంథాలయంలు విజ్ఞాన గనులని ఉపాధ్యాయురాలు మోహనలత సోమవారం పేర్కొన్నారు. కొడాలి జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కావలసిన అనేక పుస్తకాలు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. అలాగే పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయ అధికారి ఎం. సుబ్బారావు ఉపాధ్యాయులతో బహుమతులు ప్రధానం చేయించారు.